# నేటిధాత్రి

నిష్పక్షపాత నిర్భయ నిజరూపం

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

TELUGU DAILY






Wednesday 08-05-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 32 Rs 6.00








Scan QR to hear and read this news in our Netidhathri

# Stiff Fight In Between BRS And Congress

## BJP Moving With Slow Pace













- Can Car josh bring votes?
- Is people gives support to Congress?
- Are 'flower' blooms or crushed?
- Contest confined in between two parties
- In some places triangle contest
- Revanth Reddy indulged in immense campaign











- KCR meetings receiving good response
- The entry of KCR raised the heat
- Masses in large number attending KCR road shows
- Revanth Reddy also attracting large folk of masses
- Can Reventh gain upper hand against KCR?
- Can KCR protect his existence by defeating Revanth?
- What the people are saying?
- What is the response of people against parties?
- What is the opinion of voter?

HYDERBAD,NETIDHAT HRI: Now there is only seven days left for poling in Telangana. Congress, BRS and BJP leaders are in full busy with their campaign in the state. BRS boss KCR, party working committee president KTR and Harish Rao making extensive campaign in the state. Especially after five months of Assembly Elections held again polling means it has become very difficult to assess the pulse of voter. Every party has its own assessment but nobody is in a position to assess the pulse of the voters. Congress alleged that KCR family during its ten years tenure plundered the state. While BRS is saying that people deceived by

2







Scan QR to hear and read this news in our Netidhatri

# Stiff Fight In Between BRS And Congress

## BJP Moving With Slow Pace



















HYDERBAD,

NETIDHATBHHRI:

Now there is only seven days left for poling in Telangana. Congress, BRS and BJP leaders are in full busy with their campaign in the state. BRS boss KCR, party working committee president KTR and Harish Rao making extensive campaign in the state. Especially after five months of Assembly Elec tions held again polling means it has become very difficult to assess the pulse of voter. Every party has its own assessment but nobody is in a position to assess the pulse of the voters. Congress alleged that KCR family during its ten years tenure plundered the state. While BRS is saying that people deceived by Congress party. In previous electio ns Congress has put its six guarantees in front of people and assured them about successful impleme ntation of them. Unfortu nately till now five months after coming into power Congress unable to fulfil its promises. This became negative for it. Not only that in previous Assembly elections Congress extensively campaigned and made corruption allegations on Kaleswaram Project. Its six assurances and allegations made on Kaleswaram created a remarkable impact on people that caused them to vote in favour of it. Especially the videos repeatedly exhibited on Kaleswaram created negative opinion among people on BRS. At the same time the silence of BRS also turned advantage for Congress. But in these elections Congress is not in a position to make serious allegations on Kaleswaram. The reason is, crops faced severe water problem and turned into dry that caused farmers left in miserable conditions. There is no answer from Congress for this plight of farmers. In these circumstances Congress unable to make again allegations on Kaleswaram. Dried crops, lack of water and power cuts pushing the Congress in self defence. This turned into advantage for BRS and it started attacks on Congress. Congress now repeatedly telling, the prevailing draught condition in the state is due to climate change but not for the cause of its failure. If people again believe what Congress is saying, then votes will come in favour of it otherwise people will give their votes to BRS. Then what happens? If BRS win more seats, then party leadership won't sit in ideal. They will try to constantly remain with the people in the form of agitations against the government. KCR knows well how to keep the movement alive. Whatever party gain the power. It must be very careful about water, power which is most essential for farming. On these two issues Telangana sustenance is depended. If the government failed in providing these two, then its existence will fell in troubles. One should remember that Telangana formed only depending on these two issues.

### Six months before of Assembly elections BJP lost its grip

Once BJP that remain in second position in the state leaving behind Congress, left to third position after facing defeat in Karnataka. After present elections it reaches to which position is not known to anybody. If there prevail any negativity on Congress five months after coming to power is also can't say at this situation. Every party has its own assessment but people will have their own opinion. If Congress party gain more number of seats, than we can say that there is no negativity against the party among the people. Two months back those who felt that BRS lost its total grip, now remain in their astonishment after looking at the large folk of masses attending KCR road shows and meetings. If they vote in favour of BRS or not the question, but the people attending in large number for KCR meetings shows that they have not lost their confidence on BRS boss is the notable point. Even if the party cadre tries to bring the people, this much of numbers is not at all possible. Even in night time also people are waiting for KCR arrival to their region. Especially KCR road shows success in Khamman district is the indication for major political change in the state. In previous elections people moved in favour of Congress. The rural folk totally turned towards the grand old party. But five months after Congress came to power, scene totally reversed and the down trodden sections those supported Congress now it seems gradually moving towards BRS. Within five months period what it has done is the main question arising. For some reasons there appears no mistakes of Congress, in this present situation party is subjected to bear this consequence. Parliament elections within four months of period turned great disadvantage for Congress. At the same time three months after it coming to power, election code came into force. This also turned into a misfortune for Congress.

Congress is saying that because of Kaleswaram we are unable give water. Then without Kaleswaram why Congress did not give water to farmers is the question raised by BRS. Like this ball of 'Kaleswaram' has been swinging in between the courts of these two parties.

### Farmers showing their fingers against Congress

Now farmers wanting KCR back to power. In reality before the construction of Kaleswaram, KCR had taken up the works of revamp the tanks in the state. After completing these works he filled them with water. The water available in the Devadula project facilitated him to fill the entire tanks with water. Actually the Devadula Project had been taken up by Congress. If Revanth Reddy successfully utilised the Devadula water then it might have fetched to him. Unfortunately he failed in this aspect that made the farmers who are facing water problem learnt the importance of KCR, which causing to turn them in favour of KCR. Revanth Reddy also able to attract the people but when compare to previous Assembly elections, their number is less! At the same time in those days, people attended the Revanth Reddy meetings in voluntary manner, but now congress leaders and cadre moving them to participate in his road shows. We can see the scene in reverse in the case of KCR. In previous elections people were made to move by the cadre for KCR shows but now they have been attending voluntarily. Really speaking within four months of period the situation of these both parties turned into topsy-turvy manner.

### Prime Minister Modi also concentrated on Telangana

It is said that Prime Minister Modi is also planning his road shows in the state. Unfortunately there is no considerable response for these road shows. Now people are more attractive towards KCR road shows. Now the road shows trend of KCR totally drove the Modi road shows into back bench. There is tough contest between BRS and Congress is clearly visible in Telangana. Between these two parties, BJP faded away in campaign. If Congress fails to win considerable seats, then it can be treated as it lost confidence among people within five months of period. KCR value raises and 'Car' will regain its strength. It may cause for rising of differences among the leaders of Congress. So it is life or death question for Revanth Reddy. He has to win majority seats. Even BJP wines majority seats, it will become problem for Congress and BRS existence will fell in danger. That is why when comparing to BJP, both BRS and Congress are continuing their rigorous campaign. Instead BJP moving its steps in planned manner. Let us see what will happen in these elections.




నేటిధాత్రి
TELUGU DAILY



# "రాజకీయ"! "చదరంగంలో"
# "విజేత ఎవరు"



# ఢిల్లీలో మోడీ
# భువనగిరిలో 'బూర'

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- ఇదే భువనగిరి ప్రజలు కోరుకుంటున్నరు..
- బూర నర్సయ్య గౌడ్ అట్టడువర్గాల గొంతుక
- ఉమ్మడి జిల్లాలోనే రికార్డు మెజారిటీతో గెలుస్తా
- నవరత్నాలు, భువనగిరికి ఎయిమ్స్ నా కృషి ఫలితమే
- రూ. 9 వేల కోట్లు తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత నర్సయ్యది..
- 'చామల'కు ఓటేస్తే.. రాజగోపాల్ మంత్రి అవుతుడట!
- పేరు చెప్పుకొని ఓట్లడుగలేని దుస్థితి కాంగ్రెస్ అభ్యర్థిది
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ లో రెడ్లు తప్ప లీడర్లు లేరట!
- తండ్రులు రిటైర్ మెంట్ తో కొడుకులను దింపుతున్నరు
- విద్యార్థి ఉద్యమ నాయకుడు , బీసీ బిడ్డ కైలాశ్ అర్హత లేదా?
- క్లీన్ స్వీప్ భయంతోనే బీసీ రిజర్వేషన్ల రద్దు ప్రచారం..
- త్వరలో కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా రద్దు ఖాయం
- 'నేటి ధాత్రి'తో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

**నేటిధాత్రి, స్టేట్ బ్యూరో:**

'పార్టీ కంటే పర్సన్ ను చూడండి.. జెండా కంటే ఎజెండా చూడండి.. బూర నర్సయ్య గౌడ్ ఆర్భాటం కంటే అభివృద్ధి చూడండి.. ప్రధాని మోడీ దేశాన్ని పాలిస్తున్న తీరును చూడండి.. బూర నర్సయ్య గౌడ్ ను బీజేపీ నిబద్ధతను చూడండి. ప్రతిపక్షంలో ఎంపీగా ఉన్నప్పుడే .. రూ. 9 వేల కోట్లు తీసుకొచ్చిన ఘనత నాది' అని అంటున్నారు బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్. రాష్ట్ర అభివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యమని ఆయన అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో రాష్ట్రానికి భారీగా నిధులు తీసుకొచ్చానని చెప్పారు. ఎంపీగా గెలుపొందితే భువనగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు. తన ప్రత్యర్థులు ఇద్దరూ తనకు పోటీయే కారని, ఉమ్మడి జిల్లాలోనే రికార్డు మెజారిటీతో గెలిచి చూపుతానని సవాల్ విసురుతున్నారు. భువనగిరి కోటాపై కమలం జెండా ఎగరేస్తానని అంటున్న బూర నర్సయ్య గౌడ్‌తో 'నేటి ధాత్రి' ముఖా ముఖి..

## ప్రచారం ఎట్లా కొనసాగుతుంది?

'గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ ఉండాలనే నినాదం దేశవ్యాప్తంగా ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ఉంది. 'ఢిల్లీలో మోడీ భువనగిరిలో 'బూర' ఉండాలని పార్లమెంట్?నియోజకవర్గంలో రాజకీయంగా అవగాహన ఉన్న ప్రతి వ్యక్తి కోరుకుంటున్నారు. ఈ రెండు నినాదాలు చాలు.. భువనగిరిలో నేను గెలవడానికి' భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయం.

## అధికార కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు బరిలో ఉన్నారుగా?

'భువనగిరిలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు దిగి బూర నర్సయ్యను ఓడించాలని ప్రచారం చేస్తున్నారంటేనే.. అది వారి ఓటమికి సంకేతం. రాజకీయాల్లో ఎవరూ హీరోలు ఉండరు. ప్రజలు ఓటేస్తేనే.. ఎవరైన హీరో.. లేకపోతే అంతా జీరోలే.. ఉమ్మడి నల్గొండ జిల్లాను కాంగ్రెస్ కంచుకోట అంటున్నారు.. కానీ గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా లేరు కదా? 12 స్థానాల్లోనే టీఆర్ఎస్? ఎమ్మెల్యేలే గెలిచారు కదా? అంటే ప్రజల ఆకాంక్షకు తగినట్లుగా మారుతాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ పై ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ కు ఓటేశారు.. తప్పా.. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాదు. దీంతో వారు వాపును చూసి బలుపనుకుంటూ భ్రమ పడుతున్నారు. భువనగిరి ని బీజేపీ భారీ మెజారిటీతో గెలవబోతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. పూలేభవన్ పై కాషాయం జెండా ఎగరేస్తాం.

## 2018లో ఇదే కాంగ్రెస్ చేతిలో ఓడిపోయారు కదా?

'నేను ఓడిపోలేదు. కోమటిరెడ్డి స్వల్ప మెజారిటీతో బయటపడ్డారు. నైతికంగా గెలుపు నాదే.. రోడ్డు రోలర్ గుర్తు ద్వారా ప్రజలు కన్ ఫ్యూజ్ అయ్యారు. గెలుపు ఓటములు సహజం. రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ఓడిపోయిన తర్వాతనే కదా ఎంపీలుగా గెలిచింది. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచి ముఖ్యమంత్రి, మంత్రి అయ్యారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి రావడం.. తమ్ముడు రాజగోపాల్ రెడ్డి జీర్ణించుకోలేక పోవడం.. అన్న పదవిని ఎప్పుడు ఊడగొట్టాలనుకోవడం.. ఇవన్నీ మళ్లీ జరుగుతున్నాయి కదా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోవడం ఖాయమనడానికి.. నిదర్శనం ఉమ్మడి నల్గొండ జిల్లా ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులదే ఆధిపత్యం ఉంటే ప్రజలు జీర్ణించుకోలేరు. ఈ అభ్యర్థి గురించి స్థానిక కాంగ్రెస్ నేతలకే పెదవి విరుపు ఉంది. ఆయన ప్రజాసేవకుడు కాదు, సామాజిక సేవకుడు కాదు. అనేది ప్రజలే చెప్తున్నరు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి ఓటేస్తే రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో హెూం మంత్రి అవుతడంటా.. ఇంత విచిత్రమైన వాదన ఎక్కడైనా ఉంటదా? "నాకు ఓటేస్తే.. నేను నియోజకవర్గానికి ఇది చేస్తా అని చెప్తారు. నీకు దమ్మూ ధైర్యం నువ్వేం చేస్తావో చెప్పాలి. ఇప్పటికే జిల్లాలో ఉత్తమ్?కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి ఉన్నారు. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి ఎలా ఇస్తారు? రాజగోపాల్ రెడ్డి ఈ లాజిక్ ఎట్లా మిస్ అవుతుండో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ నాయకులకు తెలివి ఉంటే.. వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, మందుల సామేల్ వీరిలో ఎవరినో ఒకరిని చేస్తామంటే ప్రజలు నమ్మేవారు. గాడిద గుడ్డు అని ఒక ప్రస్తావన తెచ్చారు. అసలు వీళ్ల తెలివి ఎక్కడుందో దీనిని బట్టి అర్థం చేసుకోవాలి. గాడిద గుడ్డు పెట్టదనే మినిమం నాలెడ్జ్ కూడా వీరికి లేదు. నాకు ముఖ్యమంత్రి సన్నిహితుడు. అందుకే మీరే ఖర్చు పెట్టుకుని ఓట్లు వేయించాలి. లేకుంటే మీకు పదవులు రాకుండా చేస్తా అని బెదిరిస్తున్నారు. అసలే జిల్లాలోని నా బహుజన ఎమ్మెల్యేలు ఎంతో కష్టపడి ఎదిగి ఎమ్మెల్యేలైన వారు.. వాళ్లకు తెలియదా రేవంత్ రెడ్డికి సానుభూతి కలిసొచ్చి మల్కాజ్ గిరి ఎంపీగా గెలవలేదా? అదే సానుభూతి, తెలివిగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీలో సీఎం కాలేదా? ఇటీవల వరకు మకుటం మారాజుగా వెలుగొందిన కేసీఆర్ ఈ రోజుకు ప్రతిపక్షంలో కూర్చొని ఇంటికి పరిమితం కాలేదా? బూర నర్సయ్య గౌడ్ భారీ మెజారిటీతో గెలువ బోతున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో చరిత్ర సృష్టించబోతున్నారు.

## -మీరు గతంలో చేసిన అభివృద్ధిని నమ్ముకుంటున్నరా? మోడీ చరిష్మానా?

'కామన్ గా ఏదైనా కంపెనీతో పాటు ప్రొడక్ట్ బాగుంటేనే దానికి గుర్తింపు దక్కుతుంది. వినియోగదారులు గుర్తిస్తారు. కంపెనీ బీజేపీ బాగుంది. మోడీ బాగున్నారు.. ప్రొడక్ట్ బూర నర్సయ్య గౌడ్ బాగాలేకపోతే ప్రజలు ఆదరిస్తారా 9 వేల కోట్లు నవరత్నాలు తీసుకొచ్చిన ఘనత బూర నర్సయ్య గౌడ్ ది. ఎయిమ్స్, పాస్ పోర్ట్ కేంద్రం, కేంద్రీయ విద్యాలయాలు, ఎంఎంటీఎస్ , జాతీయ రహదారులకు నిధులు, మాతా శిశు హాస్పిటల్స్, నర్సన బీమా కుటుంబానికి దీమా, దండు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్, ఫాక్స్ కాన్ కంపెనీ, హ్యాండ్లూమ్, పెంబర్తి, తాటి పరిశ్రమ, విశ్వకర్మ యోజన ఇలా ఎన్నో పథకాల అమలుకు కృషి చేసిన.

## కాంగ్రెస్ లో బీసీ అభ్యర్థులు లేరంటారా?

'నల్గొండ జిల్లాలో రెండు ఎంపీ సీట్లున్నాయి. జానారెడ్డి కొడుకులకే ఎమ్మెల్యే.. ఎంపీ సీట్లు ఇవ్వాలా? నల్గొండ జిల్లాలో రెడ్లు లేరా? బీసీలు లేరా? ఇదే భువనగిరి సీటుకోసం విద్యార్థి ఉద్యమ నాయకుడు, బీసీ బిడ్డ పున్న కైలాశ్ నేత అర్హుడు కారా? ఆయన తెలంగాణ ఉద్యమం నుంచి పనిచేస్తున్నారు. ఎందుకు కేటాయించలేదు. ఆయనకంటే చామలకు ఏం టాలెంట్ ఉంది. ఓయూ ఉద్యమ నాయకురాలు తెలంగాణ ప్రాణాలకు తెగించి కొట్లాడ లేదా? ఆమెకు ఎందుకు ఇవ్వలేదు. కాంగ్రెస్ లో అలాంటి ఆలోచనే లేదు. అందుకే అట్టడుగు వర్గాల నుంచి అగ్రకుల పేదల వరకు మోడీ అంటే దేవుడిలా చూస్తున్నారు.'

## ఎవరికి ఎన్ని సీట్లు వచ్చే అవకాశం.. ఉంది?

'రాష్ట్రంలో 3 నుంచి 5 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలిపించే అవకాశం ఉంది. 10 సీట్లు బీజేపీకి వస్తాయి.. ప్రధాని మోడీ ప్రచారం తర్వాత ఇంకా రెండు సీట్లు కూడా పెరుగొచ్చు. నాతో పోటీ పడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతున్న భాష. ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా. బేసికల్ గా నేను సౌమ్యుడిని. కానీ నాలోని ఒక్క కోణం మాత్రమే తెలుసు బూర నర్సయ్య గౌడ్ ప్రతికూల పరిస్థితులు ఉగ్రనరసింహుడిలా ఎలా ఉంటానో కొందరికే తెలుసు. అసలు కిరణ్ కుమార్ రెడ్డి ముఖం చూసి ఎవరైన గుర్తిస్తున్నారా కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రచారంలో మా ముఖాలు చూసి ఓటెయ్యమని అడుగుతున్నప్పుడే అర్థం అవుతంది. అందుకే అదంతా ప్రజలు చూసుకుంటారు. నా లక్ష్యం అట్టడుగు వర్గాల అభివృద్ధి. ఏదైనా రిజల్ట్ ఉండనియ్ . మీదేందిరా బై కుటుంబ రాజకీయం. వేరే రెడ్లు లేరా.. బీసీలు లేరా? ఒకడికి బీసీ బిడ్డ, ఆలేరు ఎమ్మెల్యే సామంత రాజు, మరొకాయనకు వీరేశం.. వీళ్లు ఏ చిన్న పనిచేయాలన్నా.. నోటెడ్ అని రాయించుకొని రావాలి. సామేల్ కు స్వతంత్రం లేదు. నాకు ఎమ్మెల్యే ఎందుకు అర్థం కావడంలేదు. నేను కాంగ్రెస్ గాలిలో గెలిచిన. రాజగోపాల్ రెడ్డి 30 వేల మెజారిటీతో గెలిచారు. మరి 50 వేల మెజారిటీ వచ్చినోళ్లు పెద్దోళ్లా.. 30 వేలు వచ్చినోళ్లు గొప్పోళ్లా వీళ్లు చెప్పినట్లు వాళ్లు వినాలి కదా వీళ్లు తురుం కాళ్లుగా ఫీలవుతున్నారు.



## రాముడితో పేరుతో రాజకీయం చేస్తున్నారన్న కామెంట్లు వస్తున్నాయి.. దీనిపై మీ స్పందన ఏంటీ?

'మోడీ అంటే త్రీడీ.. త్రీడీ అంటే.. దేశం, ధర్మం, డెవలప్ మెంట్ గతంలో కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు తలలు నరికి పార్సల్ పంపేటోళ్లు. ఇప్పుడు దేశంలో మోడీ ప్రధాని అయ్యాక..ఉగ్రదాడుల్లో జరగలేదు. నోట్ల రద్దు ద్వారా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారు. మోడీ ప్రధాని అయ్యాక వేరే దేశాల వాళ్లు మన దేశం వైపు చూడాలంటే భయపడుతున్నారు. గతంలో భయంకరమైన హిందువునని చెప్పారు.. మాజీ సీఎం కేసీఆర్..అప్పుడు మీకు మత రాజకీయాలు గుర్తుకు రాలేదా..? అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోడీది. మోడీ పైసలు, మోడీ గ్యాస్, మోడీ ఉచిత వ్యాక్సిన్ , మోడీ బీమా ఆర్థిక వ్యవస్థను దేశంలో 3వ ర్యాంకు తెచ్చిన ఘనత మోడీది.. 5700 కిలోమీటర్ల రహదారిని నిర్మించిన ఘనత మోడీది. కోమటిరెడ్డి ఆస్తి 2009 లో రూ. 19 కోట్లు మాత్రమే 2023లో రూ. 500 కోట్లు ఎలా వచ్చాయి.. రాజకీయ వ్యాపారంతోనే ఇంత సంపద ఎలా వచ్చింది..పోలింగ్ లో నాలుగో నెంబర్ లో గుర్తు మనది ధర్మం నాలుగో పాదం మీద నడుస్తుంది ఇదే బూర నర్సయ్య గౌడ్ గుర్తు' గెలిపించాలని కోరుకుంటున్నా..

సిద్ధాంతాల నైతిక విలువల నిబద్ధత

# నేటి ధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY








బుధవారం 8-05-2024 పేజీలు : 8 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 33 రూ॥ 6.00





# విజన్...విక్టరీ...వెల్ఫేర్...

# హరీష్!

## పొలిటికల్ మాస్ మహారాజా!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




## మెదక్ పార్లమెంటు పోరులో బీఆర్ఎస్ దే విజయం!

- హరీష్ వుంటే వార్ వన్ సైడే!
- హరీష్ డిసైడైతే గెలుపు వరించాల్సిందే.
- మెదక్ బీఆర్ఎస్ గెలిచినట్లే.
- అభ్యర్థి ఎవరైనా హరీష్‌ను చూసి ఓటు పడాల్సిందే
- అలుపెరుగని యోధుడు!
- నిరంతర ప్రజాశ్రేయస్కుడు.
- పద్నాలుగేళ్ల ఉద్యమం.
- అలుపెరగని పోరాటం.
- పేద ప్రజల కోసం ఆరాటం.
- అవలీలగా ఎన్నికల సమరం.

**హైదరాబాద్,నేటిధాత్రి:**
నాయకుడంటే ఒక విజన్ వుండాలి. నాయకుడంటే విజనరీగా వుండాలి. నాయకుడంటే ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో వుండాలి. నాయకుడంటే విజయాలను అందించాలి. నాయకుడంటే సంక్షేమం చూపాలి. ప్రజలకు ప్రేమ చూపాలి. ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని వుండాలి. అధికారంలో వున్నా, లేకున్నా ప్రజల నిత్యం స్మరిస్తూ వుండాలి. నాయకుడి కోసం తపించేలా వుండాలి. ఆ నాయకుడికి ప్రజలంటే పరితపన వుండాలి. వారి కోసం అహర్నిషలు పనిచేసేలా వుండాలి. తనను నమ్ముకున్న వారిని అండగా వుండాలి. అలాంటి అన్ని సుగుణాలున్న , మనసున్న నాయకుడు హరీష్‌రావు. కంటెంటున్న వాడికి కటౌట్ చాలు అన్న పదం అటు నవతరం రాజకీయాల్లో కేసిఆర్‌కు, యువతరం రాజకీయాల్లో హరీష్‌రావుకు మాత్రమే సూటౌతుందని చెప్పడంలో సందేహం లేదు. ఎందుకంటే హరీష్‌రావు అంటేనే ఒక ఉద్యమం. ఆయన ప్రజల కోసం ఆరాటమైనా, ప్రజల కోసం సంక్షేమైనా ఒక ఉద్యమంలా చేస్తాడు. ప్రజల ప్రేమను కూడా ఒక ఉద్యమం దోచుకుంటాడు. హరీష్ అంటే ఒక పోరాటం. నాడు తెలంగాణ కోసం పోరాటం చేశాడు. సమస్యల మీద సమర శంఖారావం పూరించాడు. అధికారంలో వున్నప్పుడు ప్రజా సంక్షేమం కోసం ఆరాటపడ్డాడు. మొత్తం తెలంగాణ కోసం అహర్నిషలు కృషిచేశాడు. ఆయన పని రాక్షసుడు. అందుకే ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని వున్నారు. పదవిలో వున్నా, లేకున్నా ఆయన ముందు నాయకులంతా దిగదుడుపే. సింహం ఎక్కడున్నా సింహమే..ఏనుగుకు ఎక్కడైనా కొండంత విలువే అన్నట్లు హరీష్‌రావంటే ఏ ప్రాంత ప్రజలకైనా ప్రేమే. అందుకే ఆయన సమస్యల సాధకుడు. ప్రగతి స్వాప్నికుడు. కార్యసిద్ధి గల శ్రామికుడు. ఆయనకు అప్పగించిన ప్రతి పనిలో గెలుపును సొంతం చేసుకునే విజయుడు. రాజకీయాలలో అజేయుడు. ఎన్నికల విజేత. ప్రచారాలలో ఎదురులేని నేత. అందుకే ఆయను ట్రబుల్ షూటర్ అంటారు. ప్రత్యర్థుల మీద హరీష్‌రావు ఎక్కుపెట్టే గాండీవాన్ని తప్పించుకోవడం ఎవరి వల్ల కాదు. అంతటి సమర్థుడు హరీష్‌రావు. అందుకే ఎవరు ఔనన్నా,ఎవరు కాదన్నా బిఆర్ఎస్‌లో మలితరం, యువతరం నాయకుల్లో హరీషే నెంబర్ వన్...పార్టీలో ఆయనే సూపర్ మ్యాన్.

**పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ స్టార్ కాంపైనర్‌గా హరీష్‌రావు పోషిస్తున్న పాత్ర**


8లో


**ఎన్నికలేవైనా ఒంటి చేత్తో ప్రచారం.**

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

**20 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం 8-05-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 33 రూ॥ 6.00




## తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్

- రైతుల జీవితాలు దుర్భరం చేశారు
- ఖర్చులు తగ్గించుకుని ముందుకు వెళుతున్నాం
- తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్, జయవంకర్‌లు మాత్రమే
- ఓటీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రేవంత్ స్పష్టీకరణ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఐదేళ్ల వరకు కెసిఆర్ రుణమాఫీ చేయక పోవడంతో రైతులపై రెండింతల భారం పడిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ది పొందేందుకే ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం అని అన్నారు. మంగళవారం రేవంత్ ఓ టివి చానెల్ లైవ్ లో మాట్లాడారు.

9లో

## ఎప్పుడైనా బీజేపీ దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీ..



- మోదీకి నోటికి వచ్చిన హామీలు ఇచ్చిండు..
- మోదీ పాలనలో దేశ ప్రతిష్ట మంటగలిసింది..
- ప్రజల మధ్య చిచ్చుపెట్టడమే..

**కామారెడ్డి, నేటిధాత్రి :**
బీజేపీ ఎప్పుడైనా దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీయే తప్పా.. అది పేదల పార్టీ కాదని.. వారికి ఏ మాత్రం లాభం చేయదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ మాట్లాడుతూ.. 'కామారెడ్డి జిల్లా ఉండాల్నా? పోవాల్నా..? ఉండాలా? మరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసేస్తా అంటున్నడు. మరి మీ ఇష్టం. కాపాడుకుంటరా? పోడగొట్టుకుంటరా? కామారెడ్డి జిల్లా ఉండాలంటే.. ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో గాలి అనిల్‌కుమార్ గెలవాలి. మన భవిష్యత్ కోసం వీళ్లతోనే కొట్లాడుతరు' అన్నారు.

**మోదీకి నోటికి వచ్చిన హామీలు ఇచ్చిండు..**

'నరేంద్ర మోదీ ఈ దేశ ప్రధానిగా పది సంవత్సరాలుగా పని చేస్తున్నడు. 150 హామీలు ఇచ్చిండు. ఒక్క హామీ నెరవేరిందా? సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్ జరిగిందా? సబ్ కా సత్యనాశ్ అయ్యింది. దేశం దెబ్బతిన్నది. రూపాయి విలువ డాలర్‌తో చూసుకుంటే రూ.84 అయ్యింది. ఎగుమతులు బంద్ అయ్యాయి. దిగుమతులు పెరిగాయి. దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతుంది. మేకిన్ ఇండియా అన్నడు.. ఏమైనా జరిగిందా? డిజిటల్ ఇండియా అన్నడు.. ఏమన్నా జరిగిందా..? బేటీ పడావో బేటీ బచావో ఏమైనా జరిగిందా? అచ్చేదిన్ వచ్చిందా? అచ్చేదిన్ రాలేదు కానీ సచ్చేదిన్ వచ్చింది. జన్‌ధన్ యోజనతో ఎవరికైనా లాభం జరిగిందా? కామారెడ్డి వాళ్లకు బీజేపీ ఎమ్మెల్యేను గెలిపించారని.. భారతదేశమంతా రూ.15లక్షలు.. మీకు మోదీ రూ.30లక్షల వచ్చినయట? మరి

9లో

## కేసీఆర్ ప్రోత్సాహంతో 3వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత వనమాది

**బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సుజాతానగర్ రోడ్ షో**



**కొత్తగూడెం, నేటిధాత్రి :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ,వనమా రాఘవేంద్రరావులతో కలిసి సుజాతానగర్ రోడ్ షోకు ముఖ్య అతిథిగా హాజరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతానగర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం

9లో

## పిరమైన మోడీ..పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకండి..!



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా ఆయనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. మీరు రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో.. యావత్ తెలంగాణ సమాజం పక్షాన కొన్ని ప్రశ్నలు అడిగారు. మోదీని కేటీఆర్ ఏమేం ప్రశ్నలు అడిగారంటే.. "దయచేసి పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకండి..! దశాబ్దకాలంలో ఏం చేశారో విషయం చెప్పి ఓట్లడగండి.. ప్రధానిగా పదేళ్లు గడిచినా.. తెలంగాణ ప్రధాన హామీలను ఎందుకు మరిచారో చెప్పండి. ఒక్క తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుకు.. ఎందుకు జాతీయ హోదా ఇవ్వలేదో చెప్పండి. మా యువతకు ఉపాధినిచ్చే... కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఎందుకు పాతరేశారో చెప్పండి..
మా ఏజెన్సీ బిడ్డలకు బతుకు దెరువునిచ్చే.. బయ్యారం స్టీలు ఫ్యాక్టరీని ఎందుకు బొందపెట్టారో చెప్పండి. మా నవతరానికి కొండంత భరోసానిచ్చే.. ఐటీఐఆర్ ఐటీఐఆర్, హైదరాబాద్ ప్రాజెక్టును ఎందుకు ఆగం చేశారో చెప్పండి. తమ పిల్లల బంగారు భవితపై ఆశలు పెట్టుకున్న.. లక్షలాది తల్లిదండ్రుల ఆశయంపై ఎందుకు నీళ్లు జల్లారో చెప్పండి. తెలంగాణకు ఒక్క నవోదయ, ఒక్క మెడికల్

9లో



## కాంగ్రెస్, బీజేపీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయి

**ఎమ్మెల్యే తలసాని**

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సికింద్రాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ గెలుపతోనే సాధ్యమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐడీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కోరుకునేది అభివృద్ధి, సమస్యల పరిష్కారమేనని అది బీఆర్ఎస్

9లో

## ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం



- కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజలకు రక్షణ
- రిజర్వేషన్ల రద్దు కుట్రను ఎస్సీఎస్టీలు అడ్డుకోవాలి
- కాంగ్రెస్‌కు ఓటేసి బిజెపి కుట్రలకు అడ్డుకట్ట వేయాలి
- బీజేపీ ముసుగేసుకున్న కెసిఆర్‌తో లాభం లేదు
- మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క హెచ్చరిక

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు భాజపా యత్నిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. రిజర్వేషన్లను తొలగించేందుకే 400 సీట్లు కోరుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేసుకుంటూ వచ్చారని వివరించారు.

9లో



## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

**ఢిల్లీ , నేటిధాత్రి :**
ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై

9లో

## రాష్ట్రంలో ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం

- ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన భారీ వర్షం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలతో ప్రజలకు ఉపశమనం
- కరీంనగర్‌లో భారీ వర్షంతో రాహుల్ సభ రద్దు
- హైదరాబాద్‌లో ఈదురుగాలులతో కూడిన వర్షం

**హైదరాబాద్/కరీంనగర్, నేటిధాత్రి :** గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం

9లో







## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

- అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ
- ఓటు మక్కు వినియోగించుకున్న అమిత్ షా
- భార్యతో కలసి ఓటేసి గౌతమ్ ఆదానీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు

9లో

## గాలి అనిల్ కుమార్ గళం.. జహీరాబాద్‌కు బలం..



**జహీరాబాద్, నేటిధాత్రి :**
జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది. పదేళ్లు పదవి అనుభవించి.. అధికార కాంక్షతో బీజేపీలో చేరిన సిట్టింగ్ ఎంపీపై.. జహీరాబాద్ గడ్డపై దశాబ్దాలుగా పాతుకుపోయిన కాంగ్రెస్ అభ్యర్థిపై.. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ సమర శంఖం పూరిస్తున్నారు. నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడు గాలి అనిల్ కుమార్‌కు పట్టం కడుదాం అని బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు పార్లమెంట్‌లో తన గళాన్ని బలంగా వినిపిస్తానని హామీ ఇస్తున్న బీసీ బిడ్డ అనిల్ కుమార్‌ని గెలిపించాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
8-05-2024 బుధవారం

## ఐఎస్‌సీ, ఐసీఎస్ఈ పరీక్షల్లో సత్తా చాటిన హెచ్‌పీఎస్ విద్యార్థులు

**జూబ్లీహిల్స్, నేటిధాత్రి:**
హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇటీవల విడుదల చేసిన ఐఎస్‌సీ, ఐసీఎస్ఈ పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఒక ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు. ఐసీఎస్ పరీక్షల్లో హెచ్‌పీఎస్ బాలికలు మూడు స్ట్రీమ్‌లలో అగ్రస్థానంలో నిలిచినట్లు వెల్లడించారు. కాకి హర్షిత ఐఎస్‌సీ సైన్స్ స్ట్రీమ్‌లో 93.80 శాతం (469/500) తో స్కూల్ టాపర్‌గా నిలిచింది. హ్యుమానిటీస్ విభాగంలో మైలపల్లి రాణి ధన్యరూప 93.40 శాతం (467/500) తో ప్రథమ స్థానంలో నిలిచింది. భావ్య గార్గ్ 93 శాతంతో (465/500) ద్వితీయ స్థానంలో, వంశిక సంచేతి కామర్స్ స్ట్రీమ్‌లో 91.40 శాతం (457/500) తో అగ్రస్థానంలో నిలిచారు. హెచ్‌పీఎస్ నుంచి ఐసీఎస్ఈ పరీక్షల్లో 236 మంది విద్యార్థుల్లో 183 మంది జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అగ్రస్థానంలో అర్జున్ రావు 98.3 శాతం, యార్లగడ్డ హర్ష, శ్రీ విష్ణు, శ్రీయాన్స్ బాల్, సిద్ది బహేతి 97.2 శాతంతో ద్వితీయ స్థానంలో నిలువగా.. గ్రాంధి అచ్యుత, సూర్య అంకిత్ 97 శాతంతో రెండో స్థానంలో నిలిచారు



# హామీలు గాలికి వదిలిన రేవంత్ రెడ్డి

♦ కాంగ్రెస్ బిజెపిలకు ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు గట్టి సమాధానం చెప్పాలి
♦ బీఆర్ఎస్ ని గెలిపిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం
♦ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, ( కరీంనగర్ జిల్లా). నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పి ఇప్పుడు ఆ మాటలను గాలికి వదిలేసి కొత్త రాగం ఎత్తుకున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హుజురాబాద్ మండలంలోని సిరిసపల్లి,వెంకట్రావుపల్లి, చెల్పూర్ ఉపాధి హామీ కూలీలతో పాటు రైతులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే ఆగస్టు 15 లోపు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ్ లక్ష్మి, దళిత బంధు లాంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచేలా చేసిందన్నారు.తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆదమరచి ఉంటే మరోసారి తెలంగాణలో ఆంధ్రాలో కలిపే ప్రమాదం కూడా ఉందన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్ళేలా పార్లమెంట్లో వినోద్ కుమార్ గట్టిగా మాట్లాడతారని ఆయన అన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేంద్రంలో ఉన్న బిజెపిలు తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసింది అని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ ప్రజల తరపున మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తుందన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రస్తుత పరిస్థితిని రైతులతో ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది

➤పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి..
➤పాలమూరు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
సోమవారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం ముగించుకొని వస్తుండగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని మార్కెట్ యార్డ్ నందు రాత్రి కురిసిన వర్షానికి భారీ మొత్తంలో తడిసిన ధాన్యాన్ని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది అనడానికి ప్రత్యేక నిదర్శనం ఈ తడిసిన ధాన్యం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కల్లాలల దగ్గరికి వెళ్లి ప్రతి గింజ కొన్నాంమని .తడిసిన ప్రతి గింజకూ సమాంతర ధర కట్టించి రైతులను అదుకున్నాం అని తెలియజేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు అరి గోస పడుతున్నారని,రైతు బంధు,రైతు భీమా,పండిన పంటకు బోనస్,24 గంటల కరెంట్ ఇంకా ఏవి కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.. తప్పకుండా తడిసిన ప్రతి గింజ కొనెవరకు రైతులకు మద్దతుగా ధర్నాలు చేసి రైతులకు అండగా ఉంటామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును రాజును చేసిన ఘనత కేసీఆర్ దే నని నేడు రైతులను పట్టించుకోకుండా మార్కెట్ యార్డ్ కు తాళాలు వేసి బయట నిల్చోబెట్టి అవమనపరుస్తున్నారని మండిపడ్డారు. ఇక నైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వారిని అదుకునేవారకు పోరాడుతూనే ఉంటాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు..



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**నిజాంపేట, నేటిధాత్రి:**
నిజాంపేట మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు గ్రామంలో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలకు గ్రామ బిజెపి నాయకులు పిట్ల స్వామి ఆధ్వర్యంలో మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఉపాధి హామీ డబ్బులు కూడా కేంద్రం నిధులేనని కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనుగంటి కనకరాజు, మ్యాదరి చింటూ,దొరగోళ్ళ సతీష్, పిట్ల చరణ్,మ్యాదరి తరుణ్,కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, కూడవెల్లి వేణు,తదితరులు పాల్గొన్నారు.



## బంజారా ప్రజలు హస్తం గూటికే మొగ్గు

♦కాకర్జలా తండాలో బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలనుండి భారీగా చేరికలు..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బంజార ప్రజల ఆపద్బాంధవుడు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి జనంపల్లి ఆదేశాను మేరకు మహబూబ్ నగర్ జిల్లా మాజీ డీసీసీ అధికార ప్రతినిధి, జనంపల్లి దుష్యంత్ రెడ్డి,నవాబుపేట మండలంలోని తండాలలో ఎంపి ఎన్నికల ప్రచారము నిర్వహించారు. నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య అధ్వర్యంలో మండలంలోని మెట్టుగడ్డ తండాలో ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ యువ న్యాయం,నారీ న్యాయం,రైతు న్యాయం,శ్రామిక న్యాయం,సామాజిక న్యాయం అను అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.తండాలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రజా సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తండావాసులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అన్ని సమస్యలకు త్వరలోనే పరిష్కారం చేస్తానని అన్నారు.పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి ని భారి మెజారితో గెలిపించి సోనియా గాంధీ కి బహుమతిగా ఇస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గానికి 1000 కోట్ల బడ్జెట్ ను కేటాయిస్తారని హామీ ఇచ్చారని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్పోక్ పర్సన్ జహీర్ అక్తర్,జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీ బంగ్లా రవి,జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ నీల్య నాయక్,కొల్లూరు ఎంపిటిసి తులసి రామ్ నాయక్ ,కామారం ఎంపిటిసి భాగ్య నరసింహులు,మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,ఓబీసీ సెల్ అధ్యక్షులు బంక మల్లేష్ యాదవ్,నవాబుపేట యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ%ఘ%మండల ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్. ప్రేమ్ కుమార్ నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ నరేందర్,జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ శాగ్రు నాయక్,కోలగుట్ట తండా తులసి రామ్ నాయక్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రకాష్ నాయక్,సత్యనారాయణ,టౌన్ ప్రెసిడెంట్ తిరుపయ్యా,పి. మాన్య నాయక్, వెంకటేశ్వర తండా ఉప సర్పంచ్ భగవాన్ నాయక్,ఫుల్యా నాయక్, ఎం.లక్ష్మణ్, ఎం.సంతోష్,గజ్జ శంకర్, వినోద్ బాబా,బాదావత్ అరుణ్, అంగూర్,ఎండి ఉమర్, తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, ఉపేందర్ శ్రీను నాయక్, కె. రవి మరియు తదితర గ్రామ మరియు మండల యువకులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.



## తంగళ్ళపల్లి లో బిజెపి నిలుస్తుందా దీనికి కారకులెవరు

**తంగళ్ళపల్లి నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలంలో ఇదివరకు ఉన్న బిజెపి నేతలు నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పనిచేశారు అటువంటిది ఎంపి ఎలక్షన్లు వచ్చే నాటికి మండలంలోని అధ్యక్ష పదవుల్లో మనస్పర్ధలు వచ్చి మార్పులు వచ్చినాయి అధ్యక్షులు చేంజ్ అయినారు కార్యకర్తలు పార్టీపై అభిమానం ఉన్న వ్యక్తులు ఉన్నారని మండలంలోని పలు కార్యకర్తల అభిప్రాయం వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మనసులోని మాట ఈ విషయం ఎవరు బయటకు చెప్పకుండా చెబితే ఏమి జరుగుతుందో నని భయాందోళనలో ఉన్నట్టు ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల్లో దృష్టి పెట్టుకొని పార్టీని నమ్ముకుని ఎన్నో కష్టాలు ఎదుర్కొని కష్టకాలంలో వారిపై విధించిన కేసులను గాని సైతం లెక్కచేయకుండా పార్టీకి పనిచేసిన వారిని గుర్తించకపోవడం భవిష్యత్తులో పార్టీకి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోక తప్పదని పలువురి అభిప్రాయం ఎలాగైనా అధిష్టానం కార్యకర్తల మనోభాలను ప్రజలను వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లాల్సిందిగా ప్రజల అభిప్రాయం ఇందుకు అనుగుణంగా మండలంలో కొన్ని సంఘటనలు జరిగాయని ఇంతకు ముందున్న కార్యకర్తలు ఇప్పుడున్న కార్యకర్తలు తన మనోభావాలను ఎక్కడ బయట పెడితే తమకు ఏమవుతుందోనని భయంతో ఉన్నట్లు సమాచారం దీనిపై సంబంధిత నాయకులు ప్రత్యేక దృష్టి సారించి వారి మనోభావాలను దెబ్బ తినకుండా రానున్న కాలంలో పార్టీకి న్యాయం జరగవలసిందిగా వారు కోరుతున్నారు



## కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుపుకు సిపిఎం సిపిఐ మద్దతు





**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన సిపిఎం సిపిఐ అనుబంధ పార్టీలు కడియం కావ్య గెలుపు కోసం ఈరోజు సమావేశమై గణపురం మండల ప్రజలు కడియం కావ్యం అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకోవడం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండ లాలు గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బంద్ సాయిలు సిపిఐ కురిమిళ్ళ రాజకుమార్ ఉమ్మడి మండలాల ప్రజలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది బిజెపి పార్టీ అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం వల్ల రైతులు ప్రజలు కు కావాల్సిన అన్ని పథకాలు అందుతాయని దీనితో మన దేశ అభివృద్ధి బాగుపడుతుందని కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోటేమియా మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గుజ్జ గంగాధర్ రావు మామిండ్ల మల్లికార్జున్ వడ్లకొండ చేరాలు పసునూటి శంకర్ బాల్య కుమార్ ఓదాకర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల కు ఘన స్వాగతం పలికిన పొదెం

**భద్రాచలం, నేటిధాత్రి:**
అందరికీ నమస్కారం ఈరోజు భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండలం ముఖ్య కార్యకర్తలు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి వాజేడు మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికిన గౌరవ భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మరియు ఏఐసిసి సభ్యులు పొదెం వీరయ్య , ఈ సందర్భంగా వారితో వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు తమ్మిశ్ల వెంకటేశ్వరరావు చిడెం మోహన్ రావు చిడెం సాంబశివరావు వాసిరెడ్డి సాంబశివరావు కొల్లపూడి వరుణ్, వాజేడు వెంకటాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మన్యం సునీల్ ,పూనెం రాంబాబు మురహరి ప్రసాద్ రాజు , జగన్ రాజు మల్లె దుర్గ తదితర వాజేడు మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వీణవంక మండల కేంద్రంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రచారం

**వీణవంక , (కరీంనగర్ జిల్లా). నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల కేంద్రం లో ఉపాధి హామీకూలీల వద్ద కు వెళ్లి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6గ్యారంటీ లకు 4 పథకాలనుఅమలు పరిచిన విధానని కూలీల కు వివరించి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రం లో అమలు చేయబోయే గ్యారంటీ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాదాసి సునీల్,, ఓరెం శ్రీనివాస్, భాస్కర్, అఖిల్, దసరాపు రమేష్, రాజేష్ వెంకటేష్ ఎండీ రాజక్ తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
08-05-2024 మంగళవారం



## అమ్మ ఆదర్శ పాఠశాలలో రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలి

**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి :** ఈ నెల పది లోగా మండలములోని 21 అమ్మ ఆదర్శ పాఠశాలలో చేయాల్సిన పనులు పూర్తి చేయాలని ఎంపిడిఓ బాబు విఓ అధ్యక్షులు, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.
పాఠశాలల్లో వసతులు ముఖ్యంగా త్రాగు నీరు,టాయిలెట్, విద్యుత్, పాఠశాల మరమ్మత్తు పనులు, వెంటనే పూర్తి చేయాలని కోరారు.



## హన్మకొండలో అర్ధరాత్రి బైక్ దొంగతనం

**హన్మకొండ, నేటిధాత్రి:**
హనుమకొండలో రాత్రి బైక్ దొంగతనం జరిగింది. వివరాల్లోకి వెళితే హనుమకొండ వినాయక నగర్‌లో నివాసం ఉంటున్న తెలుకలపేల్లి ఓంకార్ అనే వ్యక్తి ఏప్రిల్ 30వ తారీఖున మంగళవారం రాత్రి తన అవసరాల నిమిత్తం బయటికి వెళ్లి వచ్చి తమ ఇంటి ముందు టీఎస్ 03 ఈ డబ్ల్యూ 4893 నంబర్ హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ గల బైక్ ను పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లి దాదాపు సమయం 10:15 గంటలకు బయటికి వచ్చేసరికి బైక్ కనిపించలేదు అని బాధితుడు చెప్తున్నాడు. అదేవిధంగా తమ ఇంటికి ఎదురుగా మాతాబార్ ఉన్నందున ఎవరైనా తీసి ఉంటారనే అనుమానంతో బాధితుడు దగ్గరలో ఉన్న కేయు పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ చేయగ ఎస్సై రవీందర్ కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .



# ఎమ్మెల్యే దొంతి పుణ్యమాని కూలీలుగా మారిన రైతన్నలు

- కాంగ్రెస్ పాలనలో కొనుగోలు కేంద్రాలు దిక్కులేవు..
- వాపస్ పోయిన నియోజకవర్గ అభివృద్ధి నిధులు.
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు.
- 7వ రోజుకు చేరుకున్న బీఅర్ఎస్ ఎన్నికల ప్రచారం.





**నర్సంపేట, నేటిధాత్రి :**
రాష్ట్రంలో పైన సీఎం రేవంత్ రెడ్డి కింద నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుణ్యమని చెరువుల వెనుక ముందు వ్యవసాయం చేసుకోవాల్సిన రైతన్నలు అదే చెరువులు కుంటలు ఎండిపోయి చెరువుల్లో చేసే ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీలుగా మారారని రాష్ట్ర సివిల్ సప్లై మాజీ చైర్మన్,తాజా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



అవేదన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కోరుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం మంగళవారం నాటికి 7 వ రోజుకు చేరుకోగా నెక్కొండ మండలంలోని ఆయా గ్రామాల్లో మండుటెండలో జోరుగా సాగింది.మాజీ ఎమ్మెల్యే పెద్ది ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో పలు గ్రామాల్లో పనులు చేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీల వద్దకు వెళ్లారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును అడిగి తెలుసుకున్నారు.రైతుబంధు,రుణమాఫీ మాయ మాటలతో చెప్పిన రేవంత్ రెడ్డి పథకాలను అమలు చేయకుండా మోసం చేశాడని కాంగ్రెస్ ప్రభుత్వంపై పలువురు ఉపాధి హామీ కూలీలుగా మారిన పలువురు రైతులు మాజీ ఎమ్మెల్యే పెద్దికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉద్యమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఎటుపోయిందని ప్రశ్నించారు. డిసెంబర్ 9 న 2 లక్షల రుణమాఫీ,మహిళలకు నెలకు 25 వందలు ఏమయ్యాయని అడిగారు.కేసీఆర్ హాయంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ అందగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇప్పటికే కరెంట్ కోతలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ప్రజలు మార్పు కోసం ఆలోచిస్తే ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి అని పేర్కొంటూ రేవంత్ రెడ్డి పాలనలో కరువు వచ్చింది.ఎక్కడికక్కడ చెరువులు ఎండిపోయాయని పేర్కొన్నారు.నియోజకవర్గానికి డిబిఎం 38 కాలువ ద్వారా చెరువుల్లోకి సాగునీరు వచ్చేందుకు వారానికి ఒక్కసారి పర్యటన చేసిన ప్రస్తున్న ఎమ్మెల్యే కనీసం అధికారులతోనైన సమీక్షా సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు.రైతుల కోసం ప్రత్యేకంగా వ్యవసాయ యాంత్రీకరణ కోసం కోట్ల రూపాయల నిధులు అలాగే నియోజకవర్గానికి వచ్చిన వివిధ అభివృద్ధి నిధులు కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వలన వాపస్ పోయాయని పెద్ది వివరించారు.నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో రెండు సంవత్సరాలు కరోనాకే సరిపోగా మిగిలుగా మూడేండ్ల పాలనలో ప్రజల కోసమే స్థానికంగా ఉంది సేవలు అందించినా..నా పాలనలో కడుపునిండా తిన్న నిద్రపోయానా నిద్రపోయిన రోజులు ఉన్నాయా అని ప్రజలతో అవేదన వెళ్ళబుచ్చుకున్నారు.కాంగ్రెస్ అసమర్థ పాలన మొదలైన వంద రోజుల్లోనే రాష్ట్రంలో మరోసారి మార్పు కావాలని ప్రజలు కోరుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు.కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ పర్భుత్వం నుండి కాపాడుకోవడం కోసం త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవీతను గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలందరిది అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

## అడ్వకేట్లకు హైకోర్టు ఉపశమనం

- వేసవి తీవ్రత వల్ల విధులకు రాలేకపోతే వ్యతిరేక ఉత్తర్వులు జారీ చేయరాదని ఆదేశం
- హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తిరుమలాదేవి

**హైకోర్టు హైదరాబాద్, నేటిధాత్రి,:-**
రాష్ట్రంలో వేసవి తీవ్రత అధికమవడంతో విధులకు హాజరు కాలేకపోతున్న లాయర్లకు హైకోర్టు ఉపశమనం కల్పించింది. తీవ్రమైన ఎండలు, వడగాడ్పుల వల్ల న్యాయవాదులు గైర్హాజరైనట్టయితే వారి కేసులకు సంబంధించి వ్యతిరేక ఉత్తర్వులు జారీ చేయరాదని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఈ తిరుమలాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే అమల్లోకి వచ్చే ఈ ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని కోర్టుల జ్యుడిషియల్ అధికారులు (మేజిస్ట్రేట్లు) పాటించాలని స్పష్టం చేశారు.



హైకోర్టు బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు వెలువడిన ఈ ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లకు పంపినట్టు తిరుమలాదేవి తెలిపారు.

## సమాచార హక్కు మండల సెక్రటరీగా వినయ్ కుమార్

**నర్సంపేట, నేటిధాత్రి :**
సమాచార హక్కు వికాస సమితి దుగ్గొండి మండల సెక్రటరీగా మల్లంపల్లి గ్రామానికి చెందిన వెంటి వినయ్ కుమార్ ఎన్నికయ్యాడు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై. కృష్ణారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రగతి కోసం చట్టబద్ధ పాలనకోసం పారదర్శకత జవాబుదారీతనం పెంపుకోసం పనిచేస్తానని తెలిపారు. అవినీతి అక్రమాలను అరికట్టడం, అర్హులైన వారికి విద్య, వైద్యం, సంక్షేమం అందదానికి అలాగే అభివృద్ధి పనులలో నాణ్యత కోసం ప్రజాధనం దుర్వినియోగం అడ్డుకోవడం కోసం ప్రజలు చెల్లించిన పన్నులతో పనులకు అయ్యే ప్రతి ఖర్చులు ప్రతి పౌరుడు తెలుసుకునే హక్కు,ఇతర హక్కులు,చట్టాలపై అవగాహన కల్పిస్తూ వ్యక్తి వికాసా మూలలను తెలుసుకోవడం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తామని కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన సూరిపల్లి సొసైటీ చైర్మన్ మాజీ సర్పంచ్

**ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి టీపీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి**

**నెక్కొండ, నేటిధాత్రి:**
మండలంలోని సూరిపల్లి పిఏసిఎస్ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగారపు గీత బాస్కెర్,చీకటి మధు, శివ రాత్రి సురేష్,రాజు, కనుక నవీన్ ,గొలుసుల కుమారి ,తుమ్మల శ్రీను, సాంబయ్య ,తదితరులు వారి అనుచారులతో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో యాభై కుటుంబలూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరితో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మీ అందరిని కంటిపాపాల కాపాడు కుంటానని, ఏకకాలంలో రుణమాఫీ చేసిన సత్తా కాంగ్రెస్ పార్టీదని ఆయన గుర్తు చేశారు.మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామా నంద్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావూ, నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, పెండ్యాల హరిప్రసాద్ సు రిపల్లి ఎంపీటీసీ మాదావతి శారద శ్రీనివాస్ ,నెక్కొండ మండల యువజన నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి కుసుమ చెన్నకేశవులు గ్రామ పార్టీ నాయకులు కవిరాజ్ చెన్నారావుపేట నెక్కొండ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 66వ డివిజన్ వాసులందరికి ధన్యవాదాలు

**హసన్ పర్తి / నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరే షన్ పరిధిలోని హసన్ పర్తి 66వ డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నిక లు జరిగి నేటికీ మూడు సంవత్సరాలు కావడం జరిగిన సందర్భంగా 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఒక ప్రకటనలో మాట్లాడు తూ నన్ను గెలిపించు కున్న నా హసన్ పర్తి పట్టణ వాసులందరికీ హృదయ పూర్వక నమస్కారం తెలియ జేస్తూ గడచిన ఈ మూడు సంవత్సరాలలో మన హసన్ పర్తి 66వ డివిజన్‌లోపల అభివృద్ధికై ఎనిమిది కోట్ల రూపాయలు కార్పొరేషన్ నిధులలో భాగంగా అభివృద్ధి పనులకై వినియోగించడం జరిగిందని తెలియజేస్తూ డివిజన్ ప్రజల ఆశీస్సులు సహకారంతో నాతో ప్రయాణమైన నా కార్యకర్త సోదరులతో ఇంకా మునుముందు అనేక పనులు చేయవలసి ఉందని తెలుపుతూ మన ఊరు కోసం అహర్నిశలు శ్రమించి డివిజన్ అభివృద్ధికై తోడ్పడుతా నని తెలియ చేస్తూ డివిజన్ వాసులందరికి ధన్యావాదాలు తెలిపారు.



## గుడుంబా వస్తావరాలపై దాడి



**నెక్కొండ, నేటిధాత్రి:**
ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ టాస్క్ ఫోర్స్ నర్సంపేట ఎక్సైజ్ సిబ్బందితో మండలంలోని చిన్న కొరుపోలు, చెరువు ముందరి తండా, కునుసో తండాలలో పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి 2300 లీటర్ల చక్కెర పానకం,45 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులపై కేసును నమోదు చేసినట్టు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరసింహారెడ్డి తెలిపారు. ఈ దాడిలో అసిస్టెంట్ కమిషనర్ నాగేశ్వరరావు, ఏఇఎస్ మురళీధర్ , శ్రీనివాస్ రెడ్డి, సీ ఐ లు నరేష్ రెడ్డి, రమేష్ చందర్, నాగేశ్వరరావు, ఎస్సై రాజన్న ,చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డుల్లో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బలరాం నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, పేరం బాబు రావు, మాజీ వార్డు సభ్యులు, వడ్డే కుమారస్వామి, వడ్డే భాగ్య, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూలపెల్లి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బత్తుల రవి, నీరటి శివ, కొత్తగట్టు ప్రశాంత్, ఇరగదిండ్ల పెంచలయ్య, బత్తుల లక్ష్మయ్య, సబ్బాని రాజేందర్, సబ్బాని రంజిత్, వడ్డే సదానందం, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాద బీజేపీని ఓడించాలి



**సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య**

**నర్సంపేట, నేటిధాత్రి :**
త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు.నర్సంపేట సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్ లెట్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిందని, అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పన, ఎంఎస్పి, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని వాగ్దానాలు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకున్నారని ఆరోపించారు.వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సింది పోయి కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి సంవత్సర కాలంగా సుమారు 750 మంది రైతులు ప్రాణత్యాగం చేసి వేలాది మంది రైతులు ఉద్యమాలు చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదని అవేదన వ్యక్తంచేశారు.వామపక్ష పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు, హన్మకొండ శ్రీధర్, అనంతగిరి రవి,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధ్వర్యంలో ప్రచారం



**హసన్ పర్తి / నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 65 వ డివిజన్ లోని దేవన్నపేట గ్రామ అధ్యక్షుడు మేకల సుదన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ నీ గెలిపించాలని కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వీరిలో మాజీ సర్పంచ్ చుంచు రవి టిపిసిసి అధ్యక్షుడు చుంచు విజేందర్, పోలేపల్లి సదానందం, దామోదర్, సూరం రాజు, మనోహర్, ఈసంపెల్లి కిరణ్, సందేల స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా బీజేపీ వైపే

- బండి వర్గం....ఈటెల వర్గం అంటూ లేవు....
- మోడీని మరో సారి ప్రధానిగా చూడడం మా లక్ష్యం....

**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హుజురాబాద్ నియోజక వర్గ బిజెపి లో రెండు వర్గాలు ఏర్పడి ఈటెల వర్గం బండి సంజయ్ కి వ్యతిరేకంగా పనిచేస్తుంది అంటూ జోరుగా వినవస్తున్న వార్తల నేపథ్యంలో కమలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మంగళవారం మాజీ మంత్రి ఈటెల నివాసంలో సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ కి వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక ఇతర పార్టీల వారు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బిజెపి నియోజక వర్గ నాయకులు మాట్ల రమేష్ విమర్శించారు. ఈటెల వర్గం..బండి సంజయ్ వర్గం వేర్వేరు అంటూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని,ఈటెల రాజేందర్ మల్కాజిగిరి లో,బండి సంజయ్ కరీంనగర్‌లో పోటీచేసిన ఇద్దరు బిజెపి తరపున పోటీ చేస్తున్నారని,అందరి లక్ష్యం బిజెపి పార్టీని,మోడీ నీ మరోసారి ప్రధానిగా చూడడమే అని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం నుండి గతంలో కంటే బండి సంజయ్‌కి ఎక్కువ మెజారిటీ రావడం ఖాయమని, ఆ దిశగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఈటెల హుజురాబాద్ నాయకులకు,కార్యకర్తలను హితబోధ చేశారని,తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తులు,యూట్యూబ్ ఛానల్ల పట్ల కార్యకర్తలు జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమములో మాట్ల రమేష్ తో పాటు దేశరాజ్పల్లి మాజీ సర్పంచ్ ఇజ్జగిరి సంపత్,పుల్ల అద్భుత రావు,శోభన్ తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షంతో అన్నదాత.... ఆగమాగం..

**కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం వల్ల తడసి ముద్దయిన వరి మొక్కజొన్నలు.**

**నల్లబెల్లి, నేటి ధాత్రి:**
మండలంలో మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వర్షంతో అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షం పాలు కావడంతో రైతులు ఆవేదన చెందారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడం వల్ల ధాన్యం తడిసి నష్టపోయామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం మరో వైపు ప్రకృతి దయ చూపకపోవడం వల్ల అపార నష్టాన్ని చవిచూశామని రైతులు గగ్గోలు పెడుతున్నారు ఏది ఏమైనప్పటికీ రైతుల ఆవేదనను అర్థం చేసుకొని అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే జీఎస్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చెరికలు



**గణపురం, నేటిధాత్రి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లాని అరుణ-తిరుపతి, మరియు వీరితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దౌడు రమేష్ భూక్య వెంకట్ రామ్ బండి భద్రయ్య చంద్రమౌళి మల్లయ్య ముక్తేశ్వర్ కట్టమల్లు వీరు నేడు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# వేదశ్రీ స్మారకార్థం ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్

## అమ్మాయిలకు ఉచిత సమ్మర్ క్యాంప్




**రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):** కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు బాలికలకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లుగా సిరిసిల్ల కుంపు అకాడమీ మాస్టర్ ఓరగంటి రామకృష్ణ తెలిపారు. తన భార్య వేదశ్రీ స్మారకార్థం నిర్వహించే ఈ ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మార్షల్ ఆర్ట్స్, కర్ర సాము, నాన్ చాక్, యోగ, కరాటే వంటి పలు విభాగాల్లో బాలికలకు ఉచిత శిక్షణ అందించనున్నారు. మరిన్ని వివరాలకి ఓరగంటి రామకృష్ణ సెల్ నెంబర్. 9676077160 ను సంప్రదించగలరు.

# కే. సుభాషిణికి డాక్టరేట్



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** జడ్చర్ల కేంద్రంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణ డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు కొనకొండ్ల సుభాషిణికి ప్రతిష్టాత్మక కళింగ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.జంతు శాస్త్రములో డాక్టర్. అజయ్ కుమార్ హరిత్ పర్యవేక్షణలో ఇక్తిక్ డైవర్సిటి, ఫిసికో కెమికల్ అండ్ మెటల్ కన్సర్ట్రేషన్స్, డైనమిక్స్ అనే అంశం పైన పరిశోధన చేసినందుకు కళింగ యూనివర్సిటీ, ఛత్తీస్గఢ్ పిఎచ్ డి, ని ప్రకటించినట్టు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్. అప్పియ చిన్నమ్మ అధ్యాపక మరియు అద్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# సొంత గూటికి చేరిన సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాజీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్



**భద్రాచలం, నేటిధాత్రి :** గత నాలుగు నెలల క్రితం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో, మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీడీ ప్యాకింగ్ కంపెనీలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా బల పరిచిన వెలిచాల రాజేందర్రావుకి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని బీడీ కారా?నాలో కోరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున గ్రామంలోప్రచారం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్ ఆసాని సత్యనారాయణ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల నరసింహ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతిసు ద్దాల కర్ణాకర్ రాపల్లి ఆనందం సామల రమేష్ మోర లక్ష్మీరాజం బండి పరశురాములు లింగం రాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండలంలో ఇంటింటి ప్రచారం



**మంగపేట, నేటిధాత్రి :** మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మంగపేట మండలంలో పలుగ్రామలలో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తాను అని చెప్పి ఇప్పుడు మాట మార్చారు అని అన్నారు,క్వింటా వడ్లకు 500 బోనస్ ఇస్తానని ఇవ్వలేదని అన్నారు, ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఒక గ్యారెంటీ కూడా అమలు చేయలేదని అన్నారు, పెన్షన్లు 4వేలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వడంలేదని అన్నారు, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు, కావున ఇప్పుడు, మళ్లీ ఓట్ల కోసం రైతు రుణమాఫీ ఆగస్టు 15 తారీకు చేస్తానని అంటున్నాడు. కావున ప్రజల గమనించాలని ఇప్పుడు జరిగే మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరి వెంట మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పి ఎ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ, సీనియర్ నాయకులు, ఆళ్ల జనార్ధన్, కోరం నర్సింహులు, చిన్నదర్ చక్రధర్, యర్రంకాని మురుషోత్తం, తదితరులు పాలుగోన్నారు.

# మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా కరీంనగర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో ఆయన ఉన్న కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని విద్యావంతుడు అయినా మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని కోరారు అలాగే కరీంనగర్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేలిపోయిందని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచులు అనిత రవీందర్ జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామా గౌడ్ ఏం సి మాజీ డైరెక్టర్ రోజా వెంగళ రమేష్ నందగిరి భాస్కర్ శివ విజయ్ నరేష్ బాలకృష్ణ ఉమాశంకర్ యాదగిరి రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

## జోష్ పెంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డికి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో గడప గడప కు వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీ ల గురించి వివరిస్తూ . ఆగస్టు 15. వరకు రైతులకు 2. లక్షలు రుణ మాఫీ గురించి ప్రజలకు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బి రాములు, మాజీ సర్పంచ్ గోపాల్, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బాండ్ర సురేష్, ఏ రాములు, మాజీ వార్డ్ నెంబర్ అంజి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నేతకాని కులస్తులు



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున నేతకని కులస్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈనెల జరిగిన పెదపెల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గ రాజారాం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర నేతకాని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభలో నేతకని కార్పొరేషన్ 3,నెలల లోపు ఏర్పాటు చేసి కార్పొరేషన్ కొరకు హైదరాబాదులో అధునాతన భవనం ఏర్పాటుకు అలాగే అధ్యక్షత పదవి ఇచ్చి నేతకని కులస్తులకు న్యాయం చేస్తా అని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని. తెలంగాణ లోని నేతకాని రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై హర్షం వ్యక్తం చెయ్యడం జరిగిందినీ, అదేవిధంగా మే 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి యువనేత ప్రజాసేవ చేసే నాయకుడు గడ్డం వంశీ కృష్ణ గారిని భారీ మెజార్టీతో నేతకాని కులస్తులు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని తెలిపారు. గత 70 సంవత్సరాల్లో నేతకాని కులస్తులకు ఎలాంటి రాజకీయ పదవుల ద్వారా గాని అదేవిధంగా ఆర్థికంగా గాని ఆదుకున్న ప్రభుత్వాలు లేవని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క కులాస్తులకు గాని వర్గాలకు గానీ న్యాయం జరుగుతుందని రేపు రానున్న రోజుల్లో కూడా నేతకాని కులాస్తులకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి గా చెందబోతున్నారని,నేతకని కులస్తులు మీడియాతో మాట్లాడటం జరిగింది. ఈ యొక్క నేతకని కార్పొరేషన్ ఏర్పాటు కు కృషి చేసిన గౌరవ ప్రజా సేవకులు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చెయ్యడం జరిగిందని, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ గారికి జైపూర్ మండల నేతకానీ కులాస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని నేతకాని కుల సంఘ నాయకులు, జైపూర్ మండల కోఆర్డినేటర్ జనగామ మంగ, జాడి లక్ష్మి, దుర్గం మల్లేష్ ,కామెర మనోహర్ ,ఆగిడి లింగన్న, జనగామ పోషణ ,కామెర లక్ష్మణ్ ,నీలం శ్రీనివాస్ ,కుమ్మరి శేఖర్, దూట చంద్రయ్య ,గోదారి తిరుపతి, దూట రాజబాబు, జుమ్మిడి కిష్టయ్య, జాడి వెంకటేష్, మరియు నేతకాని కులస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# వినోద్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపిస్తాం : కోడి అంతయ్య



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గం పార్లమెంటు అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ ని గెలిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వివేకవంతుడు విజ్ఞానవంతుడు బహుముక ప్రజ్ఞశాలి అయినటువంటి బోయిన్పల్లి వినోద్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించడం జరిగిందని ఎలాగైనా వినోద్ కుమార్‌ని గెలిపించి కరీంనగర్లో పార్టీ గెలుపు కు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండి జగన్ సీనియర్ నాయకులు జగత్ కుమార్ భానుమూర్తి రంగు ప్రసాద్ మండల యూత్ నాయకులు నెలల అనిల్ నవీన్ రెడ్డి బిఆర్ ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కనకరాజు శ్రీకాంత్ రెడ్డి చందు దేవేందర్ లింగం అరవింద్ రమణ సంతోష్ శ్రీనివాస్ తిరుపతి స్వప్న తిరుమల్ పూర్ణచందర్ మనోహర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో అర్ధరాత్రి బైక్ దొంగతనం



**హన్మకొండ, నేటిధాత్రి:** హనుమకొండలో రాత్రి బైక్ దొంగతనం జరిగింది. వివరాల్లోకి వెళితే హనుమకొండ వినాయక నగర్ లో నివాసం ఉంటున్న తెలుకలపెల్లి ఓంకార్ అనే వ్యక్తి ఏప్రిల్ 30వ తారీఖున మంగళవారం రాత్రి తన అవసరాల నిమిత్తం బయటికి వెళ్లి వచ్చి తమ ఇంటి ముందు టీఎస్ 03 ఈ డబ్ల్యూ 4893 నంబర్ హీరో హెచ్ఎఫ్ డీలక్స్ గల బైక్ ను పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లి దాదాపు సమయం 10:15 గంటలకు బయటికి వచ్చేసరికి బైక్ కనిపించలేదు అని బాధితుడు చెప్తున్నాడు. అదేవిధంగా తమ ఇంటికి ఎదురుగా మాతాబార్ ఉన్నందున ఎవరైనా తీసి ఉంటారనే అనుమానంతో బాధితుడు దగ్గరలో ఉన్న కేయు పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ చేయగ ఎస్సై రవీందర్ కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని నాయకుల వినూత ప్రచారం



**తంగళ్ళపల్లి. నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఉపాధి హామీ కూడల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కరీంనగర్ ఎంపీగా రాజేందర్ రావుని భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు చల్ల ప్యాకెట్లు అందజేస్తూ వినూత ప్రచారం నిర్వహించారు అలాగే చేతి గుర్తుపై ఓటు వేసి కేంద్రంలో ప్రభుత్వాన్ని గెలిపించుకొని మన రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలని ప్రజలందరూ గమనించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిల రాములు హనీ ఫ్ కిషన్ ఆనందం పరశురాముడు అభిషేక్ వరుణ్ తిరుపతి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుందారం అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత

- అటవీ ప్రాంతంలోకి ఎవరు వెళ్లకూడదని హెచ్చరిస్తున్న అటవీ అధికారులు
- నీలగిరి ప్లాంటేషన్ వద్ద గుర్తించిన చిరుత పులి పాదముద్రలు



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జైపూర్ మండలం లోని కుందారం అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తోందని మంగళవారం రోజున అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ కుందారం సమీపంలోని అటవీ అభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఎఫ్.డి.సి )నీలగిరి ప్లాంటేషన్ లో రెండు రోజుల కిందట సంచరించిన చిరుత పులి పాదముద్రలను గుర్తించామని చెప్పారు. కుందారం,నర్సింగాపూర్, మద్దులపల్లి, ఆరెపల్లి అటవీ ప్రాంత సమీప గ్రామాల నివాసితులు అడవిలోకి రావద్దని హెచ్చరించారు. చిరుత పులి సంచారాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు తమ పంట పొలాల రక్షణ చర్యల నిమిత్తం కరెంట్ తీగలు వాడవద్దని,చిరుత పులి కి హాని కలిగించే ప్రయత్నాలు ఎవరూ చేయవద్దని పేర్కొన్నారు. అటవీ ప్రాంతం లో చిరుత పులి సంచారం సహజమని,అది తన ఆవాసం, జీవనం కోసం వందల కిలోమీటర్లు తిరుగుతూ ఉంటుందని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరుతూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు,సిబ్బంది, అటవీ అభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఎఫ్.డి.సి) అధికారులు, సిబ్బంది సమన్వయంతో చిరుత పులి సంచరిస్తున్న సమీప ప్రాంత ప్రజలకు అడవిలోకి వెళ్లకుండా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# పోరిక బలరాం నాయక్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- బలరాం నాయక్ ని కేంద్రమంత్రిగా చేసే బాధ్యత సోనియమ్మది.
- భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం నేటిదాత్రి** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ భద్రాచలంలో భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికారాన్ని చేపడితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ఐదు న్యాయాలు,అందులో దేశ ప్రజలందరికీ ఉపయోగకరంగా పొందుపరిచినటువంటి అంశాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం కారణము ప్రజలేనని, ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా నిర్ణయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తుందని. కాంగ్రెస్ పార్టీ ప్రజాధరణ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మెండుగా ఉండి పార్లమెంట్ అభ్యర్థులుగా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన మాట్లాడారు.

ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు,కొండిశెట్టి కృష్ణమూర్తి,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, రత్నం రమాకాంత్, పి. శ్రీనివాస్,బంబోతుల రాజీవ్,చింతాడి రామకృష్ణ,నర్రా రాము,అన్నెం రామిరెడ్డి,దుదుకూరి సాయిబాబా, గాడి విజయ్,సిపిఎం నాయకులు బాలనరసారెడ్డి,వెంకట్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి,కెతినేని లలిత,కట్ట కళ్యాణి, రూపా దేవి, లక్ష్మీకాంతం,సిపిఎం,కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినే గెలిపించండి

## - గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



**సిరిసిల్ల, (నేటిధాత్రి):** పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి ఆధ్వర్యంలో స్థానిక మూడో వార్డులో మంగళవారం భారతదేశ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయిన్పల్లి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బోయిన్పల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని తెలంగాణ ఉద్యమంలో మరియు తెలంగాణ హక్కుల సాధనకై చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు.. వీరి వెంట వార్డ్ అధ్యక్షులు మెర్గు శేఖర్, గోషిక శ్రీనివాస్, దూస ఈశ్వరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూస రాజేశం, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు...

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోటే సాధ్యం

- వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- వెలిచాల రాజేందర్ రావు సోదరి రోహిణి



**రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి) :** సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు మార్కండేయ వీధిలో వెలిచాల రాజేందర్ రావు సోదరీమని రోహిణి తో కలిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారం చేపట్టారు. మరోవైపు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో నేటి ఉదయం వాకర్స్ తో పాటు కూరగాయల క్రయ విక్రయదారులతో ప్రచారం చేపట్టారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, యేల్లె లక్ష్మీనారాయణ,కాముని వనిత, కల్లూరి చందన, మ్యాన ప్రసాద్, గోలి వెంకటరమణ, నీలి రవీందర్, సామల పావని దేవదాసు, మడుపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఐదేళ్ల వరకు కెసిఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రైతులపై రెండింతల భారం పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ది పొందేందుకే ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం అని అన్నారు. మంగళవారం రేవంత్ ఓ టివి చానెల్ లైవ్ లో మాట్లాడారు. కెసిఆర్ ఏమన్నా ఆయన మాటలకు విలువ లేదని, తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ.జయశంకర్ మాత్రమేనని, కెసిఆర్ పక్కా చౌకబారు రాజకీయ నాయకుడు అని, జాతిపిత అనే పదం కెసిఆర్‌కు సూట్ కాదు అని అన్నారు. కాంగ్రెస్ కు 14 సీట్లు వస్తే ఆ గొప్పతనం కెసిఆర్‌ది అనుకుంటే తమకు అభ్యంతరం లేదు అని, ప్రతిపక్ష నేతగా కెసిఆర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో బిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీల మధ్య పోటీ ఉందని, పరోక్షంగా బిజెపిని గెలిపించడానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు కాంగ్రెస్ టా÷-గ్గ÷ట్ అని, 100 రోజుల పరిపాలన చూసే తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని, 100 రోజుల్లోనే అన్నీ అయిపోవాలంటే ఎలా? అని రేవంత్ అడిగారు. తాము అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో కేవలం 100 రోజులు మాత్రమే తాము పరిపాలన చేశామని, డిసెంబర్ 7వ తేదీన బాధ్యతలు చేపడితే, మార్చి 17వ తేదీ నుంచి ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఇసి పరిధిలోకి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణలో చీరలు, లంగలు, బనియన్, డ్రాయర్ల భాష కొనసాగుతోంది. తెలంగాణ ప్రజలకు ఈ భాష నుంచి విముక్తి ఉందా..? లేదా..? అని సీఎం రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధి అడిగారు. రేవంత్ స్పందిస్తూ.. ప్రాబ్లం మీ దగ్గరే ఉంది. మిమ్మల్ని ఒకరిద్దరిని జైలుకు పంపిస్తే కానీ సమస్య పరిష్కారం కాదు. ఇట్ల మాట్లాడగానే వాటిని ప్రసారం చేయకుండా బ్యాన్ చేయాలి. ఇలా మాట్లాడే వారిని చూపించడం బంద్ చేయాలి. సోషల్ రెస్పాన్సిబిలిటీ మీ మీద ఎక్కువ ఉంది. పొలిటికల్ రెస్పాన్సిబిలిటీ మాది. పొలిటికల్ యాంబీషన్స్ మాకు ఉంటాయి. సామాజిక బాధ్యత అమలు చేయాల్సినోళ్లు మీరు. అలాంటి భాష మాట్లాడే వారి ప్రసంగాలను నియంత్రించాలి లేదా నిషేధించాలి. అప్పుడే ఈ సమాజానికి బాధ తప్పుద్ది అని రేవంత్ సమాధానం ఇచ్చారు.

# పిరమైన మోడీ..పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకండి..!



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా ఆయనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. మీరు రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో.. యావత్ తెలంగాణ సమాజం పక్షాన కొన్ని ప్రశ్నలు అడిగారు. మోదీని కేటీఆర్ ఏమేం ప్రశ్నలు అడిగారంటే.. "దయచేసి పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకండి..! దశాబ్దకాలంలో ఏం చేశారో విషయం చెప్పి ఓట్లడగండి.. ప్రధానిగా పదేళ్లు గడిచినా.. తెలంగాణ ప్రధాన హామీలను ఎందుకు మరిచారో చెప్పండి. ఒక్క తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుకు.. ఎందుకు జాతీయ హెూదా ఇవ్వలేదో చెప్పండి. మా యువతకు ఉపాధినిచ్చే... కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఎందుకు పాతరేశారో చెప్పండి.. మా ఏజెన్సీ బిడ్డలకు బతుకు దెరువునిచ్చే.. బయ్యారం స్టీలు ఫ్యాక్టరీని ఎందుకు బొందపెట్టారో చెప్పండి. మా నవతరానికి కొండంత భరోసానిచ్చే.. ఐటీఐఆర్ ఐటీఐఆర్, హైదరాబాద్ ప్రాజెక్టును ఎందుకు ఆగం చేశారో చెప్పండి. తమ పిల్లల బంగారు భవితపై ఆశలు పెట్టుకున్న.. లక్షలాది తల్లిదండ్రుల ఆశయంపై ఎందుకు నీళ్లు జల్లారో చెప్పండి. తెలంగాణకు ఒక్క నవోదయ, ఒక్క మెడికల్ కాలేజీ.. ఒక్క నర్సింగ్ కళాశాల, ఒక్క ఐఐటీ, ఒక్క ట్రిపుల్ ఐటీ.. ఒక్క ఐఐఎం, ఒక్క ఐసర్, ఒక్క ఎన్.ఐ.డీ. ఎందుకు ఇవ్వలేదో చెప్పండి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుని.. మా రైతులపై ఎందుకు పెత్తనం చేస్తున్నారో చెప్పండి.
లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండినా.. 200కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. కాంగ్రెస్ సర్కారు పాపానికి నేతన్నలు బలైపోతున్నా.. తెలంగాణ వైపు ఎందుకు కన్నెత్తి చూడలేదో చెప్పండి. చేనేత రంగంపై జీఎస్టీ వేసి.. మగ్గానికి ఎందుకు మరణశాసనం రాశారో చెప్పండి. తెలంగాణకు కష్టపడి తెచ్చుకున్న పరిశ్రమలను.. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఎందుకు తన్నుకుపోతున్నారో చెప్పండి. మండిపోతున్న నిత్యవసర ధరలను. ఎందుకు అదుపు చేయలేకపోయారో చెప్పండి. ముడి చమురు ధరలు తగ్గినా.. మోదీ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదో చెప్పండి. భావోద్వేగాలు రెచ్చగొట్టడం కాదు.. మీరిచ్చిన 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందో చెప్పండి.
సబ్ కా సాత్, అచ్చే దిన్ లాంటి నినాదాలు.. ఎందుకు విధానాలుగా మారలేదో చెప్పండి. మీ పాలనలో పదేళ్లు గడిచినా.. ఇంకా ఉచిత రేషన్ పథకం కింద.. 80 కోట్ల పేదలు ఎలా ఉన్నారో చెప్పండి. అవినీతిపరులకు మీ పార్టీలో ఆశ్రయమిచ్చి.. రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థలను.. ఎందుకు ప్రయోగిస్తున్నారో చెప్పండి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు రాసిన.. భారత రాజ్యాంగంపై ప్రజల సాక్షిగా ప్రమాణం చేసి.. అదే రాజ్యాంగాన్ని అందరి కళ్లముందే కాలరాయకండి. దేశ ప్రధాన మంత్రిగా.. ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా.. ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నాలు చేయకండి. దేశం కోసం ఏదైనా "విజన్" ఉంటే చెప్పండి. కానీ.. దయచేసి సమాజంలో "డివిజన్" మాత్రం సృష్టించకండి. చివరగా ఒక మనవి... రెచ్చగొట్టే రాజకీయాలకు.. ఇక్కడ ఓట్లు పడవు. ఎందుకంటే.. ఇది తెలంగాణ గడ్డ.. ప్రజా చైతన్యానికి అడ్డా" అని కేటీఆర్ తెలిపారు.

# మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యధికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛెయిర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే అదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 93 సీట్లకు మూడవ దశ లోక్‌సభ పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఓటేసిన తర్వాత అదానీ మీడియాతో మాట్లాడారు. తన ఫ్యామిలీతో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఓటేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. భారత్ ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని, మరింత ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజుకు ఉన్న ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జరిగే అతిపెద్ద పండుగ ఇదే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక ఓటు శక్తివంతమైందని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు.
భారత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఓటును వేయాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా విదిశ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబం ఓటింగ్‌లో పాల్గొంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన రితేశ్ దేశ్‌ముఖ్, ఆయన భార్య జెనీలియా, ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్..లాతూర్‌లో ఓటేశారు. కేంద్రమంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, జామ్‌నగర్ భాజపా ఎమ్మెల్యే రివాబా జడేజా, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ బారామతి అభ్యర్థి సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కుటుంబం, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుటుంబం, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్లో చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

# కేసీఆర్ ప్రోత్సాహంతో 3వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత వనమాది

**కొత్తగూడెం, నేటిధాత్రి :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ,వనమా రాఘవేంద్రరావులతో కలిసి సుజాతానగర్ రోడ్ షోకు ముఖ్య అతిథిగా హాజరు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతానగర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్ షోకు హాజరయ్యేందుకు విచ్చేసిన ముఖ్య అతిథులకు గులాబీ శ్రేణులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాణసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. కేసీఆర్ ప్రోత్సాహంతో వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం నియోజకవర్గాన్ని 3వేల కోట్లతో అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారు. హైదరాబాద్ నగరంలో మాదిరిగా రోడ్లు,డివైడర్లు,సెంట్రల్ లైటింగ్ సిస్టం 30కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. కేసీఆర్ పాలనలో ఈవిధంగా అభివృద్ధి జరిగింది. చీకటి పడినా కూడా ఇంకా లైట్లు వేయలే,రాష్ట్రంలో ఈ 5నెలల్లో వచ్చిన మార్పు ఇదే ఎంపీ రవిచంద్ర ఈ మాట అనగానే వీధి లైట్లు వెలిగాయి. ఆ తర్వాత 2నిమిషాలకే మళ్లీ లైట్లు బంద్ అయ్యాయి,వచ్చిన మార్పు చూస్తున్నారు కదా! ఇక మీరే ఆలోచన చేయండి అన్నారు రవిచంద్ర ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత చేరువ కావాలనే సదాశయంతో కేసీఆర్ గారు 23కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న నాయకులు కొత్తగూడెం జిల్లాతో పాటు మరికొంటిని రద్దు చేసి 17జిల్లాలను మాత్రమే కొనసాగిస్తారట జిల్లా ఏర్పాటుతో కొత్తగూడెంతో సహా చుట్టుపక్కల భూముల విలువ పెరిగింది, గొప్ప అభివృద్ధి జరిగింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాను రద్దుపరిస్తే కొత్తగూడెం అభివృద్ధి కుంటుపడుతుంది,ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి అసెంబ్లీ ఎన్నికల్లో తాము పొరపాటు చేశామని నాలుక కర్చుకున్న ప్రజలకు దాన్ని సరిదిద్దుకునే



అవకాశం వచ్చింది. పార్లమెంటులో తెలంగాణ ప్రజల పక్షాన బలమైన వాణి వినిపించే, పోరాడే మన అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది.

# కాంగ్రెస్, బీజేపీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయి



**హైదరాబాద్, నేటిధాత్రి :**
సికింద్రాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ గెలుపతోనే సాధ్యమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐడీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కోరుకునేది అభివృద్ధి, సమస్యల పరిష్కారమేనని అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని చెప్పారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అలాగే సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఈ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

**ఢిల్లీ , నేటిధాత్రి :**
ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండా నిలిపివేసింది. గురువారం, లేదంటే వచ్చేవారం కేజ్రీవాల్ పిటిషన్‌పై తీర్పును వెలువరించే అవకాశం ఉన్నది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తే.. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పరిగణలోకి తీసుకుంటామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఇటీవల విచారణ సమయంలో తెలిపింది.
అయితే, విచారణ సందర్భంగా కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. సీఎంకి వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని.. ఆయన అరెస్టు చట్టవిరుద్ధమని సింఘ్వీ తెలిపారు. ఈడీ ఎదుట విచారణకు హాజరుకాకపోవడం అరెస్టు ఆధారం కాదన్నారు. మధ్యంతర బెయిల్ వచ్చిన సమయంలో ప్రభుత్వ పనుల జోలికి వెళ్లొద్దని కోర్టు కోరుతుందని.. మధ్యంతర బెయిల్ ఇస్తే ప్రభుత్వ పనులతో పాటు.. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన ఫైల్స్ జోలికి వెళ్లబోమని.. కోర్టుకు సంఘ్వీ హామీ ఇచ్చారు.
కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. నేతల కోసం ప్రత్యేకంగా కేటగిరిని తీసుకురాలేమని పేర్కొంది. ప్రస్తుతం దేశంలో ఎంపీలకు సంబంధించి దాదాపు 5వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. కేజ్రీవాల్ విచారణకు సహకరిస్తే అరెస్టు చేసేవారు కాదని.. తొమ్మిదిసార్లు సమన్లను జారీ చేసినా పట్టించుకోలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 2022లో గోవా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ 7స్టార్ గ్రాండ్ హయత్ హెూటల్‌లో బస చేశారని, హెూటల్ బిల్లును చన్‌ప్రీత్ సింగ్ చెల్లించారని కేసు విచారణ సందర్భంగా ఈడీ కోర్టుకు తెలిపింది.
గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల ప్రచారానికి నిధులు అందజేసినట్లు చన్‌ప్రీత్ సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈడీ తరపు న్యాయవాది అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను వ్యతిరేకిస్తూ.. ఇది రాజకీయ ప్రేరేపిత కేసు కాదని.. ఈ కేసులో జరుగుతున్న రాజకీయాల గురించి మాకు ఆందోళన లేదన్నారు. కానీ తమ ఆందోళన సాక్ష్యాల గురించేనన్నారు. ప్రారంభంలో తమ దృష్టి అరవింద్ కేజ్రీవాల్‌పై, ఆయనపై చర్యలు తీసుకోవాలనే ఆలోచన లేదని.. దర్యాప్తు పురోగతి సాధించిన సమయంలో ఆయన పాత్ర స్పష్టమైందని ఈడీ వివరించింది.

# ఎప్పుడైనా బీజేపీ దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీ..



వచ్చినయా? రాలేదా? రూ.15లక్షలు రాలేదు.. రూ.30లక్షలు రాలేదా? ఎవరికీ ఏం జరుగలేదు' అన్నారు.

## మోదీ పాలనలో దేశ ప్రతిష్ట మంటగలిసింది..

'రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నడు. మరి జరిగిందా? ఇలా ఇష్టం వచ్చినట్లు.. నోటికి వచ్చినట్లు 150 వాగ్ధానాలు చెప్పిండు. ఒక్కటి కూడా అమలు కాలేదు. దేశ ప్రతిష్ట మంటగలిసింది. రూపాయి విలువ పడిపోయింది. అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ట దెబ్బతిన్నది వాస్తవం. మనకు రావాల్సిన నవోదయ పాఠశాలలు రాలేదు. రావాల్సిన మెడికల్ కాలేజీ రాలేదు. మన ఏడు మండలాలు ఆంధ్రాకు అప్పగించాడు. మన సీలేరు విద్యుత్ ప్రాజెక్టును ఆంధ్రాకు అప్పగించాడు. తెలంగాణకు ఏ నాడు ఒక్క మంచి పని నరేంద్ర మోదీ చేయలేదు. పైగా తల్లిని చంపి బిడ్డను బతికించారని అంటడు. తెలంగాణ ముచ్చట ఎప్పుడు వచ్చినా తల్లిని చంపి.. బిడ్డను బతికించారని ఓ దిక్కుమాలిన మాట మాట్లాడుతడు. మొన్న ఉత్తర భారతదేశంలో అదే మాటమాట్లాడిండు. అది కూడా పూరా ఝూటా. ఈ రకంగా బీజేపీ పరిపాలన మనకు ఏరకమైన మంచి చేయలేదు' అన్నారు.

## ప్రజల మధ్య చిచ్చుపెట్టడమే..

'మనకు ఉన్న రెండు నదులను కృష్ణా, గోదావరి నదిని తీసుకుపోయి వేరేవాళ్లకు ఇస్తా అని చెబుతడు. బీజేపీ ఎప్పుడైనా దోపిడీదారుల పార్టీ. పెట్టుబడిదారుల పార్టీ తప్ప.. అది పేద ప్రజల పార్టీ కాదు. అది పేదలకు ఏమాత్రం లాభం చేయదు. ఈడ కాదు భారతదేశం నలుమూలలా ఎక్కడ మంచి చేసిన దాఖలా లేదు. ఎంతసేపు మతవిద్వేషం పెట్టాలి. ప్రజల మధ్య చిచ్చుపెట్టడం, గందరగోళం చేసుడే తప్ప.. ఏ ఒక్క మంచి పని ప్రజలకు జరిగిన పరిస్థితి లేదు. అందువల్ల బీజేపీ పార్టీ పనికాదు. ఓటు వేసిన వేస్టే తప్ప.. నదుల్లో నీళ్లపోతయ్ తప్ప.. మనకు ఏం లాభం జరుగదు' అన్నారు.

# ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు భాజపా యత్నిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. రిజర్వేషన్లను తొలగించేందుకే 400 సీట్లు కోరుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేసుకుంటూ వచ్చారని వివరించారు. దాని ద్వారానే దళితులు, గిరిజనులకు అవకాశాలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో సంపద, వనరులు, అధికారం కొద్దిమంది చేతుల్లోనే నలిగిపోతోంది. జనాభా దామాషా ప్రకారం ప్రజలు వనరులు పొందలేకపోతున్నారు. దాని ప్రకారం వనరులను మేం సమానంగా పంచుతాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కులగణన చేపడతాం అని వివరించారు. అవసరమైతే రిజర్వేషన్ల శాంత పెంచే ప్రయత్నం చేస్తామని అన్నారు. కానీ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు తొలగించేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దేశంలోని 90 శాతం ప్రజల హక్కులు కాలరాసేందుకు చూస్తున్నారని విమర్శించారు. హక్కులను కాపాడుకునేందుకు ఓటు ద్వారా హస్తం పార్టీని నిలబెట్టుకోవాలి. కాషాయ పార్టీకి ఓటు వస్తే భవిష్యత్తు లేకుండా పోతుంది. ఆ పార్టీ హయాంలో దేశ ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడింది. ఆర్ఎస్ఎస్ దేశం కోసం పోరాటం చేస్తున్నట్లు నటిస్తోంది. రాష్ట్రంలో భాజపాకు స్థానం లేకుండా చేయాలి. దేశంలో ఆ పార్టీ అధికారంలోకి రాకుండా బలహీన వర్గాలు కృషి చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఎత్తివేయడం లక్ష్యంగా బీజేపీ ప్రయత్నం చేస్తోందని, అందువల్ల ప్రజలు అప్రమత్తం కావాలని భట్టి విక్రమార్క అన్నారు. నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ చూస్తోందన్నారు. 'సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని భట్టి విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. బిజెపితో ఉన్న ప్రమాదాన్ని గుర్తించి .. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు. దేశంలో భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బీజేపీ చేస్తున్న అన్యాయానికి కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు. కేసీఆర్, బీజేపీ ముసుగు తీసేసి మాట్లాడితే మంచిదన్నారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచే రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర మొదలైందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గుమ్మడికాయల దొంగ.. అంటే భుజాలు తడుముకున్నట్లు కేసీఆర్ పరిస్థితి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో మా పార్టీ 14 సీట్లు గెలుపు పక్కా అని పేర్కొన్నారు. బిజెపి ప్రజల హక్కులను తొక్కి పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ పవర్లోకి వస్తేనే రిజర్వేషన్ల కుట్ర ఆగుతోందన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఉన్న వాస్తవాలు మాట్లాడితే బీజేపీ నేతలు కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యంగం ఇచ్చిన రిజర్వేషన్లను ఎత్తేస్తారా? అని ప్రశ్నించారు భట్టి . రిజర్వేషన్లు ఎత్తేసేందుకు 400 సీట్లు అడుగుతున్నారు.. ఈ ఎన్నికల్లో బీజేపీని బొంద పెట్టాల్సిందేనని చెప్పారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేస్తూ వచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పవర్లోకి రాగానే కులగణన చేస్తుందన్నారు. ఫెడరల్ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మల్టీ పార్టీ సిస్టమ్ ఉన్నటువంటి దేశం భారత్ అని చెప్పారు. 10 సంవత్సరాల్లో దేశంలో బీజేపీ అల్లకల్లోలం సృష్టించిందన్నారు. అవినీతిలో మునిగి తేలిన కేసీఆర్ గురించి మాట్లాడటానికి ఏం లేదని భట్టి అన్నారు

# రాష్ట్రంలో ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం

**హైదరాబాద్/కరీంనగర్, నేటిధాత్రి :**
గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. తెలంగాణలోని పలు జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.
గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పొద్దంతా భానుడి భగభగలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు పలు చోట్ల టెంట్లు కుప్పకూలి పోయాయి. సమయానికి టెంట్ల కింద ఎవరు లేక పోవడంతో పెను తప్పిన ప్రమాదం తప్పింది. దీంతో కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సభ రద్దు అయింది. సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభకోసం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురు గాలుల ధాటికి కుర్చీలు చెల్లాచెదురయ్యాయి. ఆ సమయంలో టెంట్ల కింద కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కాగా, జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధన్యం తడిసిపోయింది. చెట్లు విరిగి పడటంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు రాష్ట్రంలోని పలు జిల్లాలో వర్షం పడింది. రంగారెడ్డి, భోంగీర్, మల్కాజిగిరి, జనగాం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో మంగళవారం ఉదయం అక్కడక్కడా వర్షాలు కురిసి ప్రజలకు కొంత ఊరటనిచ్చాయి. హైదరాబాద్‌లోని మారుమూల ప్రాంతాల్లో కూడా అక్కడక్కడా వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లోని దక్షిణ ప్రాంతంలోని దిల్‌సుఖ్‌నగర్, కాప్రా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, మలక్‌పేట్, గోషామహల్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల్లో 3 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. గత కొన్ని వారాలుగా రాష్ట్రంలో ఎండలు చుక్కలు చూపించాయి. ఎండ తీవ్రత నుండి వర్షం హైదరాబాద్ ప్రజలకు ఉపశమనం కలిగించిందని నగర వాసులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. భారీగా ఈదురుగాలులు వీచాయి. కూకట్‌పల్లి, మూసాపేట్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. బాలానగర్, ఫతేనగర్, సనత్ నగర్‌లోనూ వర్షం పడుతోంది. జీడిమెట్ల, చింతల్, షాపూర్, కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్‌లో ఈదురుగాలతో కూడిన వర్షం కురుస్తోంది. జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ ప్రాంతాల్లో పెనుగాలులు వీచాయి. అదే సమయంలో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా చెట్లు, హోర్డింగ్స్ నేలకూలాయి.

# రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు మంజూరు చేయాలి

- రైతుబంధు నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు...
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని కోరిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి





**మంగపేట, నేటిధాత్రి:**
సార్వత్రిక ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు మరియు వ్యవసాయ ఉపకరణాలను మంజూరు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు మిర్చి రైతుల కోసం ఉద్యాన శాఖ ద్వారా ప్రత్యేక పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంగపేట మండల కేంద్రానికి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో జమ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు వ్యవసాయ రంగం మరియు అనుబంధ రంగాలలో వ్యవసాయంత్ర పరికరాలకు మరియు ఉపకరణాలకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించారని అదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వివిధ పథకాల కింద రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు పలు పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాలకు మందుల పిచికారి నిమిత్తం డ్రోన్ లను తొంబై శాతం రాయితీపై వీలైనన్ని ఎక్కువగా మంజూరు చేయాలని పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని సాంబశివరెడ్డి కోరారు వచ్చే వర్షాకాలం సీజన్ నుండి ఆ దిశగా ప్రయత్నం చేస్తామని సీతక్క సాంబశివరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొనగా సాంబశివరెడ్డి వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు ఉన్నారు

# ఎండను సైతం లెక్కచేయని హమాలీ కార్మికులు

- ఐకెపి ఆధ్వర్యంలో వేగవంతంగా కొనసాగుతున్న వడ్ల కొనుగోలు కేంద్రం....



**చేర్యాల నేటిధాత్రి:**
మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఎండను సైతం లెక్కచేయకుండా హమాలి కార్మికులు, రైతులు వేగవంతంగా వడ్ల కొనుగోలు కేంద్రం ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతుందని సిఏ కోట మల్లేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రంలో మంచినీరు, కరెంటు సౌకర్యం, లారీల కొరత లేకుండా, భారదాని కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నామని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని అన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు ఇంటింటిప్రచారంలో భాగంగా స్థానిక నేత జిల్లా నగేష్



**కూకట్పల్లి, నేటిధాత్రి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసాని జ్ఞానే శ్వర్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక శాసనస భ్యులు గాంధీ ఆదేశాలతో ఆల్విన్ కాలనీ ఫేస్2, ఆదిత్య నగర్,రాఘ వేంద్ర కాలనీ,సాయి నగర్ వెస్ట్, కాలనీలో ప్రచారంలో సంబంధిత కాలనీ అధ్యక్షులు కృష్ణ రావు కట్ట శ్రీను రాజేష్ చంద్ర కాశీనాథ్ యాదవ్ చిన్నూల శ్రీను తదితరులతో కలిసి పాల్గొన్న డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సా ధ్యం కాని హామీలతో ప్రభుత్వం ఏర్పరిచిన ప్పటికీ స్థానికంగా ప్రజల మనసును దోచుకోలేకపోయింది దీ నికి కారణం తీవ్ర త్రాగునీటి సమ స్య కరెంటు సమస్య పారి శుద్ధ్య కార్మికుల లోపం కళ్యాణ లక్ష్మి షా దీ ముబారక్ లో తులం బంగారం ప్రతి మహిళకు 2500 భృతి ప్యాసింజర్ ఆటో ఉన్నవారికి 12000 చేయూత నిరుద్యోగు ల 4000 భృతి,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయల సబ్సి డీ గ్యాస్ ఇలాంటి కీలకమైన హామీలను మూ డు నెలల్లో ఇస్తానని మాట ఇచ్చి అ వి నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రె స్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెం టు ఎలక్షన్లో ప్రజల గట్టి గుణపాఠం చెప్తారు ఆల్విన్ కాలనీ డివిజన్లో కొంతమంది నాయకులు మభ్యపెట్టి ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ ప్రభు త్వం టిఆ ర్ఎస్ నాయకుల కాంగ్రెస్ లో చేసుకోవడం జరుగుతుందికానీ క్షేత్రస్థాయిలో ప్రజలు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విధేయులుగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వబోతున్నారని వార న్నారు ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# హస్తం గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

- శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్
- పార్టీ జెండాను ఎగురవేస్తాం:కూన సత్యంగౌడ్



**కూకట్పల్లి, నేటిధాత్రి:** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజ కవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన సత్యంగౌడ్ తెలి పారు. మంగళవారం రోజు శేరిలిం గంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్నగర్,హైదర్ నగర్ హనుమాన్ దేవాలయం రోడ్,డాక్టర్ ఆర్.ఎం.పి పురాన్ సింగ్ గల్లితో పాటు కొన్ని అపార్ట్మెంట్లోనిఓటర్లను కలిసి వారి ఇంట్లో ఎన్ని ఓట్లు ఉన్నాయో ఎంత మంది ప్రస్తుతం ఓట్లు వేస్తున్నారో వివరాలు తెలుసుకొని వారికి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డికి ఓటు వేయా లని పాంప్లెంట్లను అందజేశా మన్నా రు. ఈరోజు 9:30 గంటలకు ప్రారం భమైన ఓటర్ లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని,తెలియజే యడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయక త్వంలో అభివృదే ప్రధాన ఎజెండా గా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజల ను కూన సత్యంగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ విభాగపు యూత్ నాయకులు ముజాహిద్ (ముజ్జు భాయ్), మారుతికుమార్, అప్రోచ్,ముక్తార్భాయ్,రహీంబాయ్,మహిళలు సాదా జ్యోతి, లక్ష్మి,అరుణ, యువకులు తదితరులు పాల్గొ న్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలంలో మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా కురిసిన వర్షంతో వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షం పాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే ధాన్యం తడిసిపోయే పరిస్థితి దాపురించిందని ఆరోపిస్తున్నారు.తేమశాతం వచ్చిన తూకం వేయకపోవడం, లారీల కొరతను సాగుగా చూపుతూ తూకం వేసిన ధాన్యం బస్తాలను తీసుకుపోకపోవడం తో ధాన్యం రాశులు, ధాన్యం సంచులు తడిసి ముద్దయ్యాయని ఆ నష్టాన్ని భరించేది ఎవరంటూ అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన మర్రి మల్లేశం అనే రైతు దాదాపు 5 ఎకరాలలో వరి ధాన్యం పండించారు. తన వరి ధాన్యం 375 సంచులు దాదాపు నాలుగు రోజుల క్రితం తూకం వేసి లారీలు రావడం లేదంటూ నేటికీ తీసుకుపోలేదని అన్నారు. అటు ధాన్యం సంచులు కూడా నెట్టు వేయకపోవడంతో మంగళవారం కురిసిన వర్షానికి ధాన్యం సంచులు మొత్తం తడిసిపోయాయని ఆవేదన చెందారు. ఇప్పుడు తడిసిన ధాన్యం సంచుల పరిస్థితి ఏమిటని, దానికి సంబంధించి నష్టాన్ని ఎవరు భరిస్తారు అంటూ ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా తనకు ఎలాంటి కోతలు విధించకుండా తన ధాన్యం తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.

# ఎమర్జెన్సీ సర్వీసుల పై అవగాహన ప్రోగ్రాం



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలోని, ఒడితల పిహెచ్ సి లో ఆశ ఏ నేమ్స్ మీటింగ్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడినటువంటి 108 నియానటల్ అంబులెన్స్ ని అప్పుడే పుట్టినటువంటి పిల్లల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకి ఏ విధంగా ఉపయోగించుకోవాలో దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా 108 సర్వీస్, 102 సర్వీస్ కూడా అదేవిధంగా ఎఫ్ హెచ్ ఎస్(పార్థివ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవేర్నెస్ డెమో ప్రోగ్రాం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ సమ్మర్ సీజన్లో సన్ స్ట్రోక్ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ : దేవేందర్, పైలట్ రియాజ్, సత్యం మరియు ఆశాస్ ఎన్ నేమ్స్ మెడికల్ ఆఫీసర్స్ , నవత హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎం సి సి నోడల్ ఆఫీసర్ నరేష్



**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో ఈనెల 13వ తారీకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఎం సి సి నోడల్ ఆఫీసర్ డి ఆర్ డి ఓ నరేష్ పరిశీలించారు పోలింగ్ కేంద్రాలలో ఉన్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు పోలింగ్ కేంద్రాలలో బాత్రూంలో మంచినీటి సౌకర్యం తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పకడ్బందీగా మంచి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఆయన వెంట ఎస్బిఎం డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకటేష్ ఎన్ ఆర్ ఎం కోఆర్డినేటర్ నితిన్ ఏపీవో ఇన్చార్జ్ రాజు టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# శివారం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శివారం గ్రామపంచాయతీ స్థానిక రైతుల, పరిసర గ్రామాల రైతుల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శివారంలో డి సి ఎం ఎస్ సివిల్ సప్లై ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం 2023-24 యాసంగి సీజన్ కు గాను ప్రారంభించారు. మంగళవారం రోజు న స్థానిక రైతులందరూ కలిసి రైతుల స్వయం సమక్షంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, పరిసర గ్రామాల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరినారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అర్నె సమ్మయ్య మాట్లాడు తూ నాణ్యత కలిగిన వరి ధాన్యానికి ఒక క్వింటాల్ కి రూ 2203 చెల్లించబడునని, సాధారణ రకం వరి ధాన్యానికి ఒక క్వింటాల్ కి రూ 2183 ధర చెల్లించబడునని తెలిపారు. తేమ 17%, చెత్త తాలు 1.0%, మట్టి బిడ్డలు రాళ్లు 1.0%, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం5.0%, తక్కువ రకం మిశ్రమం 6.0% నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండేలా చూడాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, హమాలి కూలీలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం కట్టలింగంపేటలో మరణించిన "మోత్కు పల్లి మల్లయ్య" రోడ్డు ప్రమాదంలో మరణించిన చందుర్తి మాజీ సర్పంచ్ "మర్రి మల్లేశం మర్రిగడ్డలో మరణించిన "వాసం లస్మవ్వ" గార్ల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి %ఉ%రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంధ్ర లక్ష్మణ్ రావు, బోడపట్ల కుంటయ్య, పల్లికొండ సంజీవ్, రవీందర్ రావు, సత్తయ్య, కుంటయ్య, లచ్చయ్య%ఉ%మండల కో-ఆప్షన్ బత్తుల కమలాకర్ , అనిల్ దారం కావ్యశ్రీ - బాల్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కత్తి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బొడిగె అనిల్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు దారం రాజు, వనపర్తి సతీష్, బండ రవి, గజవాడ జనార్ధన్,కత్తి రాజు, గసికంటి కిషన్, నేతికుంట రాజు, సంకోజీ శ్రీనివాస్, ఎగు మామిడి కృష్ణ రెడ్డి, పెరుక శంకర్,పుల్లూరి రాజు,దూది లచ్చిరెడ్డి, మల్యాల శ్రీనివాస్ తదితరులు..

# కడియం కావ్య గెలుపుకు కాంగ్రెస్ లో చేరిన మైలారం బిఆర్ఎస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర జి ఎస్ ఆర్



**గణపురం, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లాని అరుణ-తిరుపతి, మరియు వీరితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దౌడు రమేష్ భూక్య వెంకట్ రామ్ బండి భద్రయ్య చంద్రమౌళి మల్లయ్య ముక్తేశ్వర్ కట్టమల్లు వీరు నేడు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

# పామిరెడ్డిపల్లి లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిన్నారెడ్డి



**వనపర్తి, నేటిదాత్రి:**
పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి గ్రామస్తులను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీని చేస్తుందని ఆయన అన్నారు నా రెడ్డి వెంట చిన్నారెడ్డి వెంట పామి రెడ్డి ప ల్లి మాజీ ఎంపీటీసీ బాలస్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పవన్ కల్యాణ్‌కు నాని మద్దతు



టాలీవుడ్ యాక్టర్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఫోకస్ అంతా ప్రస్తుతం ఏపీ ఎన్నికలపైనే ఉందనే విషయం తెలిసిందే. త్వరలో ఏపీ అసెంబ్లీ స్థానాలకు జరుగనున్న ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమంలో బిజీగా ఉన్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ తరపున పలువురు సినీ ప్రముఖులు ప్రచారంలో కూడా దూసుకెళ్తున్నారు. తాజాగా పవన్ కల్యాణ్‌కు న్యాచురల్ స్టార్ నాని మద్దతు తెలియజేశాడు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశాడు నాని. మీరు రాజకీయాల్లో పెద్ద యుద్ధాన్ని ఎదుర్కోబోతున్నారు. మీ సినీ కుటుంబంలో వ్యక్తిగా మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని.. అన్ని వాగ్దానాలను నెలవేర్చాలని కోరుకుంటున్నా. నాతోపాటు యావత్ సినీ పరిశ్రమ మీ వెంట ఉంటుందని విశ్వసిస్తున్నా. ఆల్ ది వెరీ బెస్ట్ సార్.. అని ట్వీట్ చేశాడు నాని. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# ఇండియన్ సినిమా రూపురేఖలు మార్చే 'కల్కి



ప్రభాస్ 'కల్కి 2989 ఏడీ'లో తాను నటిస్తున్నట్టు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తేల్చి చెప్పేశారు టాలీవుడ్ హల్క్ రానా. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ భారీ పాన్‌ఇండియా సినిమాలో అమితాబ్, కమల్‌హాసన్, దీపికా పదుకొణే, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. వీళ్లతోపాటు రానా కూడా ఇందులో ముఖ్యభూమిక పోషిస్తున్నట్లు కొన్నాళ్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. వీటిపై తన తాజా ఇంటర్వ్యూలో వివరణ ఇచ్చారు రానా. 'నేనూ, డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఇద్దరం ఒకటో తరగతి నుంచీ ఫ్రెండ్స్. పైగా తను నా తొలి సినిమా 'లీడర్'కి శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్‌గా పనిచేశాడు. మా ఇద్దరి అనుబంధం ఈనాటిది కాదు. అందుకే విదేశాల్లో జరిగిన 'కల్కి' ప్రమోషన్స్‌లో పాల్గొన్నాను. దాంతో ఆ సినిమాలో నేనూ ఉన్నట్టు రాసేస్తున్నారు. నిజానికి 'కల్కి'లో నేను లేను. అయితే ఒక్కటి మాత్రం చెప్పగలను. 'కల్కి' సామాన్యమైన సినిమాకాదు. ఈ సినిమాతో ఇండియన్ సినిమా రూపురేఖలు మారనున్నాయి. 'ఎవెంజర్స్' స్థాయి సినిమా అవుతుంది' అని చెప్పారు రానా.

# యుద్ధం కొనసాగుతోంది నిఖిల్ టీం స్వయంభు అప్‌డేట్



సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ హిట్స్‌ను ఖాతాలో వేసుకుంటున్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ ఈ యంగ్ యాక్టర్ తొలిసారి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు 20గా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా చాలా రోజుల తర్వాత షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర అప్‌డేట్ అందించింది నిఖిల్ అండ్ మేకర్స్ టీం. స్వయంభు టీం.. ఒక పురాతన కాలం బ్యాక్‌డ్రాప్‌లో సాగే యుద్ధ ఎపిసోడ్‌ను భారీ స్థాయిలో చిత్రీకరిస్తోంది. 12 రోజులపాటు జరుగనున్న ఈ షెడ్యూల్‌ను రూ. 8 కోట్ల భారీ బడ్జెట్‌తో షూట్ చేస్తున్నారు. నిఖిల్ యాక్షన్, స్టంట్స్‌తో సాగే ఈ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతుందని మేకర్స్ ట్వీట్ చేశారు. తాజా అప్‌డేట్‌తో సినిమా స్టన్నింగ్‌గా గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని అర్థమవుతోంది. స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నిఖీల్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో వస్తోంది. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్.. కాగా కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.

# బాత్ పిక్

తెచ్చిన తంటామనకు పెద్దగా కనిపించని విషయం.. పక్కవాళ్లకు భూతద్దంలో కనిపించవచ్చు. అందుకే మన చర్యల పరిణామాలను ముందుగా పసిగట్టి జాగ్రత్త తీసుకోవాలి. ఈ విషయంలో కొందరు సినీ సెలబ్రిటీలు వీక్. తొందరపడి పోస్టులు పెట్టేయడం, తర్వాత నాలిక కరుచుకోవడం. చాలామంది విషయంలో ఇది పరిపాటైపోయింది. నిరంతరం వార్తలో ఉండే స్టార్ హీరోయిన్ సమంత.. టవల్ కట్టుకొని ఇన్ఫ్రారెడ్ ఆవిరి బాత్ చేస్తున్న పిక్ ఒకటి తాజాగా పోస్టు చేసింది. ఆ పోస్ట్‌లో ఈ బాత్ వల్ల కలిగే ప్రయోజనాలను కూడా రాసింది. ఏమనుకుందో ఏమో.. అంతలోనే పోస్ట్‌ను డిలీట్ చేసేసింది. అయితే ఈ కొద్ది సమయంలోనే ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. కొందరు ఆకతాయిలైతే సమంత పోస్ట్ చేసిన పిక్‌ను మార్ఫింగ్ చేసి, ఇబ్బందికరంగా చూపిస్తూ వైరల్ చేశారు. సామ్ అభిమానులేమో ఒరిజినల్ పిక్‌ను వైరల్ చేస్తున్నారు. ఏదేమైనా మొత్తంగా బూమరాంగ్ అయ్యింది. ఈ నేపథ్యంలో సమంత పరోక్షంగా స్పందిస్తూ.. 'మిమ్మల్ని మీరు సమర్థించుకోవాల్సిన అవసరం లేకుండా.. నిరూపించుకోవాల్సిన అవసరం రాకుండా జీవించడమే నిజమైన విజయం' అనే కొటేషన్‌ని పోస్ట్ చేసింది. ఈ పిక్‌పై జరుగుతున్న రాద్ధాంతానికి ఫుల్‌స్టాప్ పెట్టడానికే సామ్ ఈ క్యాప్షన్ షేర్ చేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# పవన్ కల్యాణ్ ఇష్టంతోనే రాజకీయాల్లోకి వచ్చాడు

# ఓటర్లకు చిరంజీవి సందేశం



టాలీవుడ్ యాక్టర్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఏపీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని తెలిసిందే. త్వరలో ఏపీ అసెంబ్లీ స్థానాలకు జరుగనున్న ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమంలో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ తరపున పలువురు సినీ ప్రముఖులు ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోదరుడు పవన్ కల్యాణ్‌కు మద్దతు తెలియజేస్తూ.. ఓటర్లతో, ప్రత్యేకించి పిఠాపురం ప్రజలతో సందేశాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. కొణిదెల పవన్ కల్యాణ్.. అందరికి మంచి చేయాలి.. మేలు జరుగాలనే విషయంలో ముందువాడిగా ఉంటాడు. తన గురించి కంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం పవన్ కల్యాణ్‌ది. ఎవరైనా అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏదైనా చేయాలనుకుంటారు. కానీ కల్యాణ్ తన సొంత సంపాదనను కౌలు రైతుల కన్నీళ్లు తుడిచేందుకు ఖర్చు చేయడం, సరిహద్దు దగ్గర ప్రాణాలకు తెగించి పోరాడే జవాన్ కోసం పెద్ద మొత్తం అందివ్వడం, మత్స్యకారులతోపాటు ఎంతోమంది తను సాయం చూస్తుంటే ఇలాంటి నాయకుడు కదా జనాలకు కావాల్సింది అనిపిస్తుంది. పవన్ కల్యాణ్ సినిమాల్లోకి బలవంతంగా వచ్చాడు.. కానీ రాజకీయాల్లోకి మాత్రం ఇష్టంతోనే వచ్చాడు. అన్యాయాన్ని ఎదిరించకుండా మౌనంగా ఉండే మంచి వాళ్లవల్లనే ప్రజాస్వామ్యానికి మరింత నష్టమని జనం కోసం జనసైనికుడయ్యాడు. ప్రజల కోసం, రాష్ట్రభవిష్యత్ కోసం పవన్ కల్యాణ్ అనే శక్తిని వినియోగించాలంటే చట్టసభల్లో అతడి గొంతు మనం వినాలి. జనసేనాని ఏం చేయగలడో చూడాలంటే పిఠాపురం ప్రజలు కల్యాణ్‌ను గెలిపించాలి.. అంటూ సందేశాన్ని పంచుకోగా నెట్టింట వైరల్ అవుతోంది.









# విజన్...విక్టరీ...వెల్ఫేర్...

# హరీష్!

# పొలిటికల్ మాస్ మహారాజా!

**హైదరాబాద్,నేటిధాత్రి:**
నాయకుడంటే ఒక విజన్ వుండాలి. నాయకుడంటే విజనరీగా వుండాలి. నాయకుడంటే ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో వుండాలి. నాయకుడంటే విజయాలను అందించాలి. నాయకుడంటే సంక్షేమం చూపాలి. ప్రజలకు ప్రేమ చూపాలి. ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని వుండాలి. అధికారంలో వున్నా, లేకున్నా ప్రజల నిత్యం స్మరిస్తూ వుండాలి. నాయకుడి కోసం తపించేలా వుండాలి. ఆ నాయకుడికి ప్రజలంటే పరితపన వుండాలి. వారి కోసం అహర్నిషలు పనిచేసేలా వుండాలి. తనను నమ్ముకున్న వారిని అండగా వుండాలి. అలాంటి అన్ని సుగుణాలున్న , మనసున్న నాయకుడు హరీష్‌రావు. కంటెంటున్న వాడికి కటౌట్ చాలు అన్న పదం అటు నవతరం రాజకీయాల్లో కేసిఆర్‌కు, యువతరం రాజకీయాల్లో హరీష్‌రావుకు మాత్రమే సూటౌతుందని చెప్పడంలో సందేహం లేదు. ఎందుకంటే హరీష్‌రావు అంటేనే ఒక ఉద్యమం. ఆయన ప్రజల కోసం ఆరాటమైనా,ప్రజల కోసం సంక్షేమైనా ఒక ఉద్యమంలా చేస్తాడు. ప్రజల ప్రేమను కూడా ఒక ఉద్యమం దోచుకుంటాడు. హరీష్ అంటే ఒక పోరాటం. నాడు తెలంగాణ కోసం పోరాటం చేశాడు. సమస్యల మీద సమర శంఖారావం పూరించాడు. అధికారంలో వున్నప్పుడు ప్రజా సంక్షేమం కోసం ఆరాటపడ్డాడు. మొత్తం తెలంగాణ కోసం అహర్నిషలు కృషిచేశాడు. ఆయన పని రాక్షసుడు. అందుకే ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని వున్నారు. పదవిలో వున్నా, లేకున్నా ఆయన ముందు నాయకులంతా దిగదుడుపే. సింహం ఎక్కడున్నా సింహమే..ఏనుగుకు ఎక్కడైనా కొండంత విలువే అన్నట్లు హరీష్‌రావంటే ఏ ప్రాంత ప్రజలకైనా ప్రేమే. అందుకే ఆయన సమస్యల సాధకుడు. ప్రగతి స్వాప్నికుడు. కార్యసిద్ధి గల శ్రామికుడు. ఆయనకు అప్పగించిన ప్రతి పనిలో గెలుపును సొంతం చేసుకునే విజయుడు. రాజకీయాలలో అజేయుడు. ఎన్నికల విజేత. ప్రచారాలలో ఎదురులేని నేత.అందుకే ఆయను ట్రబుల్ షూటర్ అంటారు. ప్రత్యర్థుల మీద హరీష్‌రావు ఎక్కుపెట్టే గాండీవాన్ని తప్పించుకోవడం ఎవరి వల్ల కాదు.అంతటి సమర్థుడు హరీష్‌రావు. అందుకే ఎవరు ఔనన్నా,ఎవరు కాదన్నా బిఆర్‌ఎస్‌లో మలితరం, యువతరం నాయకుల్లో హరీషే నెంబర్ వన్...పార్టీలో ఆయనే సూపర్ మ్యాన్.

## పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్ స్టార్ కాంపైనర్‌గా హరీష్‌రావు పోషిస్తున్న పాత్ర అందరి చేత ప్రశంసలు అందుకుంటోంది.

గత ఎన్నికలు వేరు.గతంలో ఆయన చూపిన చొరవ వేరు. పార్టీ అధికారంలో వున్నప్పుడు వుండే పాత్రకు, ప్రతిపక్షంలో వున్నప్పుడు నిర్వర్తించే పాత్రకు చాలా తేడా వుంటుంది. పార్టీ అధికార పక్షంలో వున్నప్పుడు పార్టీ శ్రేణులు కూడా ఎంతో సహకరిస్తాయి. అప్పుడు నాయకుల వెంట శ్రేణులు ఎప్పుడూ వుంటారు. అధికారంలో లేనప్పుడు శ్రేణులను ప్రతి క్షణం కనిపెట్టుకుంటూ వుండడం, వారిని ఎన్నికలకు సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలు అంత సులువైనవి కాదు. అధికారంలో వున్నప్పుడు నాయకుల కోసం శ్రేణులు ఎదురుచూస్తుండడం పరిపాటి. కాని అధికారంలో లేనప్పుపడు శ్రేణుల కోసం ఎంత సమయమైనా వేచిచూడాల్సిన సందర్భాలు కూడా నాయకులకు ఎదురుకావొచ్చు. అయితే హరీష్‌రావు నాయకత్వంలో వుండే విశిష్టమైన లక్షణం చాలా అరుదుగా వుంటుంది. ఆయన అధికారంలో వున్నప్పుడైనా, అధికారంలో లేనప్పుడైనా ఒకేలాగా వుండడం మాత్రమే తెలుసు. అందుకే ఆయన అందరికీ నచ్చుతాడు. అంతే కాదు పార్టీలో ఏ నాయకుడైనా, ఎలాంటి సమస్యనైనా సునాయాసంగా చెప్పగిలేంత చనువు ఒక్క హరీష్‌రావు వద్దమాత్రమే వుంటుంది. ఎవరు ఏది చెప్పినా వింటాడు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చినప్పుడు ఎంత సేపైనా వారి సమయం కేటాయిస్తాడు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమింటే ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి తన వద్దకు రావొద్దని సూచిస్తాడు. నేనే మీ దగ్గరకు వచ్చినప్పుడు మీ సమస్యలు చెప్పండి. ఏదైనా అత్యవసరం అయితే తప్ప తన వద్దకు రండి అని చెప్పగలిగేంత గొప్ప గుణం ఆయనది. ఎందుకంటే చాలా మంది నాయకులు ఎన్నికల సమయంలో తప్ప, ఇతర సమయాల్లో ప్రజలకు అందుబాటులో వుండరు. నాయకుల దగ్గరకు ప్రజలు ఒకటికి పదిసార్లు తిరిగే సందర్భాలు కూడా వుంటుంటాయి. కాని హరీష్‌రావు వద్దకు ఎవరొచ్చినా, అదే రోజు ఆ వ్యక్తి పని పూర్తికావాలి. మళ్లీ మళ్లీ ప్రజలు తన వద్దకు రప్పించుకోవడం అన్నది ఏనాడు జరగదు. అందుకే ప్రజలు ఆయనను అంతగా అభిమానిస్తారు. సిద్దిపేట మొదటిసారి ఎన్నికల బరిలో నిలిచినప్పుడు తప్పితే, తర్వాత కాలంలో ఏనాడు హరీష్‌రావు వాడవాడలా తిరిగి ప్రచారం చేయాల్సిన అవసరం ఇప్పటికీ రాలేదు. కారణం ఆయన ఎప్పుడూ ప్రజల్లోనే వుంటారు.ఎన్నికల సమయంలో మీరు ప్రత్యేకించి రావొద్దని ప్రజలే హరీష్‌రావు ప్రేమతో చెబుతుంటారు. అంతటి అభిమానాన్ని సొంతం చేసుకున్న నాయకులు చాలా అరుదు. అందులో హరీష్‌రావు అగ్రగణ్యుడు.

## ఎన్నికలు ఏవైనా, ఎక్కడైనా, ఎంత కష్టతరమైనా సరే పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో హరీష్‌రావు పాత్ర అమోఘం. అనన్య సామాన్యం.

ఎందుకంటే ఎన్నికల పోరు ఆయనకు తెలంగాణ బాటలో అలవాటైన మార్గం. ఉద్యమ కాలంలో హరీష్‌రావు పాత్ర లేని ఎన్నిక లేదు. అది స్థానిక సంస్థల ఎన్నికలైనా, శాసన సభ ఎన్నికలైనా, పార్లమెంటు ఎన్నికలైనా...ఏ ఎన్నికలైనా హరీష్ ముందుండాల్సిందే...గెలిపించేందుకు హరీష్ తోడు వుండాల్సిందే..అందుకే ఉద్యమ కాలంలో ఏ ఉప ఎన్నిక వచ్చినా హరీష్‌రావు అక్కడ ప్రచారం చేయాల్సిందే. .అన్నంతగా జనాన్ని ఆకర్శించగలిగారు. జనం మొప్పును పొందగలిగారు. ఆయన సాదించిన ఎన్నికల విజయాలు నభూతో నభిష్యతి.తన ఎన్నికలే కాదు, తన తోటి వారందరి ఎన్నికలను గట్టెక్కిస్కాడు. హరీష్ ఎన్నికల ప్రచారం చేశాడంటే అక్కడ విజయ మే..అంతెందుకు బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ ఎన్నికల ప్రచారం కూడా ఎప్పుడూ భుజాలపై మోసే నాయకుడు హరీష్‌రావే. ప్రతి ఎన్నికల్లోనూ సిద్దిపేటతోపాటు, గజ్వేల్ ఎన్నికల బాధ్యత కూడా హరీష్‌రావే తీసుకుంటాడు. కేసిఆర్ అప్పగించిన ఇతర నియోజవర్గాలలో ప్రచారం సాగిస్తుం టాడు. ఇలా బిఆర్‌ఎస్‌ను కంటిపాపలా కాపాడుకునే నాయకుడు హరీష్ రావు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లోనూ మెదక్ నియోజకవర్గాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం సాగిస్తున్నాడు. ఒక రకంగా ఆయన పోటీ చేస్తున్నంత సీరియస్‌గానే ప్రచారంలో విస్తృతంగా పాలు పంచుకుంటున్నాడు. అటు మెదక్ ప్రచారంతోపాటు, తెలంగాణ వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొంటూ అహర్నిషలు కృషి చేస్తున్నాడు. గత శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు స్థానాలు తప్ప, మిగతా అన్ని స్థానాలను గెలిపించిన ఘనత హరీష్‌రావుదే. తెలంగాణలో ఉప ఎన్నికలు అంటే చాలు హరీష్ పరిగెత్తాల్సిందే?: ఇప్పుడున్నంత నిమ్మలం ఒకనాడు లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో నిర్విరామంగా దశాబ్ధంన్నర కాలం. కడుపు నిండా తిన్నది లేదు. కంటినిం డా నిదురపోయిన సమయం లేదు. ప్రయాణాలలో పెద్ద పైళ్లు ముందు పెట్టుకొని, సంతాకాలు చేసిన రోజులున్నా యి. తన కారే కార్యాలయంగా మల్చుకొని హరీష్‌రావు పనులు పూర్తి చేసిన రోజులున్నాయి. ఇలాంటి అనుభవం ఎవరికీ ఎదరు కాలేదు కావొచ్చు. ఎందుకంటే నాడు హరీష్‌రావుదే తెరాసబాధ్యత.

## ఉప ఎన్నికల వచ్చిన ప్రతీసారి ఆయన పడిన శ్రమ అంతా ఇంతా కాదు.

ప్రజలకు ఏం కావాలో హరీష్‌రావుకు తెలుసు. ప్రజల ఏ కోరుకుంటున్నారో తెలుసు. తన నియోజకవర్గంలో ప్రజలకు ఏలాంటి అవసరాలు వున్నాయో తెలుసు. ఏఏ ఊరిలో ఎలాంటి సమస్యలున్నాయో తెలుసు. ఏ వ్యక్తి ఏ గ్రామానికి చెందిన వ్యక్తో కూడా తెలుసు. ఒక్కసారి ఒక వ్యక్తిని చూస్తే మర్చిపోవడం అంటూ వుండదు. ఒక్కసారి పేరు వింటే ఎంత కాలానికైనా గుర్తుపట్టి పిలవడం తెలుసు. అంత జ్ఞాపకశక్తి కల్గిన నేత హరీష్‌రావు. అభివృద్ధి అంటే ఏమిటో, ప్రజలు కోరుకునేదేమిటో తెలిసిన నాయకుడు హరీష్‌రావు. అందుకే సిద్ధిపేట అంటే హరీష్‌రావు అన్నంత సార్ధకత సంపాదించుకున్నారు. ముప్పై ఏళ్ల క్రితం సిద్దిపేటకు ఇప్పటి సిద్ధిపేటకు ఎంతో తేడా వుంది. 1985 లో తొలిసారి సిద్దిపేట నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికైన కేసిఆర్ సిద్దిపేట అభివృద్ధికి పునాదులు వేశారు. 2005లో ఎమ్మెల్యే అయినా హరీష్ రావు ఆ పునాదుల మీద గొప్ప నగరాన్ని నిర్మాణం చేశారు. సిద్దిపేటను నభూతో నభిష్యత్ అని చెప్పుకునేలా విస్తరింపజేశారు.నగరంగా ఉన్న సిద్దిపేటను మహానగరంగా తీర్చిది ద్దారు. ఇక నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అందమైన ప్రకృతి వనం చేశారు. సకల సౌకర్యాలు కల్పించారు.మా ఊరికి ఇది లేదు అన్నంతగా అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తిచేశారు. పల్లెసీమలు వికసింపజేసే లా ప్రగతిని కనబర్చారు. అందరూ అబ్బుర పడేలా చేశారు. ఇది అందరి వల్ల సాధ్యమయ్యేది కాదు. ముప్పై ఏళ్ల క్రితం నగర పంచాయితీ స్థానం నుంచి కేసిఆర్ సిద్దిపేట ఎమ్మెల్యేగా వున్న సమయంలో మున్సిపాలిటీ స్థాయికి పెంచారు. తెలంగాణ సాధించుకున్నాక హరీష్‌రావు మున్సిపల్ కార్పోరేషన్ చేశాడు.నగరంగా వున్న సిద్దిపేటను మహానగరంగా మార్చి, గొప్ప నగరంగా తీర్చిదిద్దాడు. ఒకనాడు సిద్దిపేటలో నీటి కటకట విపరీతంగా వుండేది. సిద్దిపేట పట్టణంలోనే కాదు, నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో నీటి కటకట వుండేది. కేసిఆర్ ఎమ్మెల్యేగా వున్నప్పుడు కొంత నీటి గోస తీర్చాడు. ఇంటింటికీ మంచినీళ్లు అందించారు. దాని కొనసాగింపుగా హరీష్‌రావు సిద్దిపేటలో జలసిరులు నాట్యమాడేలా చేశాడు. ఈ రెండూ ఏ కాలంలో నిర్వర్తించి, ప్రజల మన్ననలు పొందిన నాయకుడు హరీష్‌రావు.



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999